www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -283 సోమవారం 19 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

**నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో**

**ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ: భట్టి విక్రమార్క**

**కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం**

**ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి**

హైదరాబాద్**జనవరి 18 ప్రజావినికిడి**
కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై మిగతా 2లో...

# ఫిబ్రవరి 15లోపే..

## మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్

**రిజర్వేషన్లకు ఆమోదం116 మున్సిపాల్టీలు,**

**7 కార్పొరేషన్లలో ఎన్నికలు**

**బాసర టు భద్రాద్రి టెంపుల్ సర్క్యూట్‌పై క్యాబినెట్ సబ్‌కమిటీ**

**మెట్రోరైల్ రెండోదశ భూసేకరణ కోసం రూ.2,787 కోట్లు**

**మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటు**

**మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలుడవివరాలు వెల్లడించిన మంత్రులు**



హైదరాబాద్**జనవరి 18 ప్రజావినికిడి**
రాష్ట్రంలోని 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. దీనికి సంబంధించి బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం ఖరారైన రిజర్వేషన్లకు ఆమోదం తెలిపింది. ఫిబ్రవరి 15న శివరాత్రి, 16న రంజాన్, ఆ తర్వాత విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున, వెంటనే ఎన్నికలు పూర్తిచేయాలని భావించింది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు నిర్వహిస్తారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైదరాబాద్‌కు వెలుపల మేడారంలోని సమ్మక్క-సారలమ్మల సన్నిధిలో ఆదివారం రాత్రి రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. మిగతా 2లో...

## దావోస్ కు చంద్రబాబు బృందం పయనం...



**పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన**

**నాలుగు రోజుల పర్యటనలో 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి**

**ఐబీఎం, గూగుల్ క్లౌడ్, టాటా సన్స్ సహా పలు దిగ్గజాలతో భేటీ**

**ప్రపంచ వేదికపై ఏపీని ప్రమోట్ చేసేందుకు ప్రత్యేకంగా 'ఏపీ లాంజ్' ఏర్పాటు**

మంగళగిరి**జనవరి 18 ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్విట్జర్లాండ్‌లోని దావోస్ పర్యటనకు బయల్దేరారు. ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) 2026 వార్షిక సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఉన్నతస్థాయి బృందంతో కలిసి ఆదివారం రాత్రి విజయవాడ నుంచి

## ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

**రెండేళ్లకు ఒకసారి 8 శాతం ఫీజు పెంపునకు ప్రతిపాదన**

**ప్రభుత్వ నిర్ణయంపై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభ్యంతరం**

**త్వరలో కేబినెట్ ముందుకు ఫీజుల నియంత్రణ బిల్లు**

హైదరాబాద్**జనవరి 18 ప్రజావినికిడి**
తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సామాన్య తల్లిదండ్రులపై భారం తగ్గించే లక్ష్యంతో రెండేళ్లకు ఒకసారి కేవలం 8 శాతం మాత్రమే ట్యూషన్ ఫీజు పెంచుకునేలా విధివిధానాలు ఖరారు చేసింది. ఈ మేరకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి కసరత్తు చేస్తోంది. ఈ అంశంపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సుల మేరకు విద్యా కమిషన్ మిగతా 2లో...




## మీడియా పంచాయితీలోకి ప్రభుత్వాన్ని లాగొద్దు

**ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

### బీజేపీతో రాజ్యాంగానికి ప్రమాదం

**చరిత్ర పునరావృతం.. 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యం**

**భవిష్యత్ కార్యాచరణతో ప్రణాళికాబద్ధంగా ముందుకు**

**మంత్రులపై అభియోగాలొస్తే నన్ను వివరణ అడగండి**

**సింగరేణి కోల్‌మైన్ టెండర్లలో అణాపైసా అవినీతి లేదు**

**ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు**

**మున్సిపల్ ఎన్నికల్లో 70శాతంపైగా సీట్లివ్వండి**

**పాలేరు నియోజకవర్గంలో**

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



## ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

**చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు**

**ఆర్టీఐ కమిషన్‌కు ఐదుగురు కమిషనర్ల ఎంపిక**

**ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్**

**ముఖ్యమంత్రి సిఫార్సులకు గవర్నర్ ఆమోదం**

**నూతన కమిషనర్లు మూడేళ్లు లేదా 65 ఏళ్ల వయసు వరకు పదవిలో కొనసాగింపు**



# అదరం-బెదరం

**ట్రంప్ బెదిరింపులపై ఈయూ దేశాల మండిపాటు**

**సంబంధాలు దెబ్బతింటాయని హెచ్చరిక**

హైదరాబాద్**జజనవరి 18 ప్రజావినికిడి**
గ్రీన్‌లాండ్‌తో ముడిపడిన సుంకాల విషయంలో అమెరికా, దాని యూరోపియన్ భాగస్వాముల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో పశ్చిమ దేశాల మధ్య ఐక్యత విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ వివాదం చైనా, రష్యా దేశాలకు ఉపకరించవచ్చునని యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానాల అధిపతి కాజా కల్లాస్ హెచ్చరించారు. మిగతా 2లో...



# రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోం..!

**ఎన్టీఆర్ 30వ వర్ధంతి సభలో నివాళులర్పించిన సీఎం చంద్రబాబు**

**ఎన్టీఆర్ సంక్షేమ బాటలోనే కూటమి ప్రభుత్వం పయనిస్తోందని వెల్లడి**

**ఏపీ రాజధాని అమరావతే అని ఉద్ఘాటన**

**గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు, 'క్రెడిట్ చోరీ' ఆరోపణల ఖండన**

**2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం**

**రాష్ట్రంలో రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోమని హెచ్చరిక**

మంగళగిరి**జనవరి 18 ప్రజావినికిడి**
ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అవుతుందా? మరి ఆయన (జగన్) ఎక్కువగా బెంగళూరులో ఉండేవారు, అటువంటప్పుడు దాన్నే రాజధానిగా ప్రకటించాల్సింది అంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాజధాని విషయంలో గత పాలకులు సృష్టించిన గందరగోళానికి ప్రజలు సార్వత్రిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 30వ వర్ధంతి సందర్భంగా మిగతా 2లో...




## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

**కేంద్ర పథకాలను టీఎంసీ సర్కారు అడ్డుకుంటోంది**

**ఓట్ల కోసం అక్రమ వసలదారులకు మద్దతు**

**బెంగాల్ ర్యాలీలో మోదీ**

**సింగూరు/కలియాబోర్, జనవరి 18:**
తృణమూల్ కాంగ్రెస్ పాలనలోని 'మహా జంగిల్ రాజ్'కు వీడ్కోలు పలకడానికి పశ్చిమ బెంగాల్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్డీయే బిహార్‌లో 'జంగిల్ రాజ్'ను అంతం చేసిందని గుర్తుచేశారు. పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా సింగూర్‌లో, అస్సాం రాష్ట్రం కలియాబోర్‌లో ఆదివారం నిర్వహించిన ర్యాలీల్లో మోదీ ప్రసంగించారు. "ఇండియా గేట్ ముందు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రతిష్ఠించింది బీజేపీ ప్రభుత్వమే. మొదటిసారిగా ఆజాద్ హింద్ ఫౌజ్ సేవలకు ఎర్రకోట వద్ద గౌరవం లభించింది. అండమాన్ నికోబార్ దీవుల్లోని ఒక ద్వీపానికి నేతాజీ పేరు పెట్టాం. మిగతా 2లో...



# ఫిబ్రవరి 15లోపే..

(మొదటి పేజీ తరువాయి)

ఆ వివరాలను మంత్రులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనసూయ సీతక్క విలేకరులకు వెల్లడించారు. రాష్ట్ర 27వ మంత్రివర్గ సమావేశం సమ్మక్క, సారలమ్మ నివాసమైన పుణ్యక్షేత్రంగా భావించే మేడారంలో జరగడం చాలా సంతోషంగా ఉందని మంత్రులు చెప్పారు.రాష్ట్రంలోని 14 ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల కార్యాలయాల నిర్మాణాలకు ప్రభుత్వ భూముల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2027 జులై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు ఉన్నాయనీ, ఆ నదీ పరీవాహక ప్రాంతంలోని పురాతన దేవాలయాలన్నింటినీ కలిపి బాసర టు భద్రాద్రి వరకు టెంపుల్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి, ఎకో టూరిజం, పురాతన ఆలయాల అభివృద్ధిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేవాదాయ, రెవెన్యూ, అటవీ,పర్యాటక, పురాతత్వశాఖల సంయుక్తాధ్వర్యంలో ఈ కమిటీ ఇచ్చే నివేదిక, ప్రణాళికలపై మార్చి 31 లోపు నిర్ణయాలు తీసుకుంటారు. హైదరాబాద్ మెట్రోరైల్ ఫేజ్-1లో ఎల్ అండ్ టీ నుంచి సంస్థను టేకోవర్ చేసే అంశంపై చర్చించారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు.మెట్రోరైల్ ఫేజ్-2(ఏ) లోని నాలుగు కారిడార్లు, ఫేజ్-2(బీ)లోని మూడు కారిడార్ల నిర్మాణం కోసం భూ సేకరణ ప్రతిపాదనల అమలుకు రూ.2,787 కోట్ల నిధుల కేటాయింపునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పనుల్ని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని నిర్ణయించారు. నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. లా కళాశాలలో 24 పోస్టులు, ఫార్మసీ కళాశాలలో 28 పోస్టుల భర్తీకి అనుమతి లభించింది. ఇవన్నీ సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులని మంత్రులు తెలిపారు. హైదరాబాద్‌లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పోస్టుకు ఆమోదం లభించింది. అలాగే హైదరాబాద్‌లోని ఐ ట్రిబుల్ సీ నుంచి శిల్పా లేఅవుట్ వరకు 9 కి.మీ., రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారమవుతాయని ఈ సందర్భంగా మంత్రులు చెప్పారు.ములుగు జిల్లాలో పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం రూ.143 కోట్ల మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి, ములుగు జిల్లాలోని ఐదు గ్రామాలు, 30 చెరువులు, కుంటలను నింపుతారు. దీనివల్ల 7,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు లభిస్తుంది. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమ్మక్క, సారలమ్మ పునరుద్ధరణ దేవాలయాన్ని ప్రారంభిస్తారని మంత్రులు తెలిపారు. ఇక్కడి రాతినిర్మాణాలు మరో వెయ్యేండ్ల వరకు చెక్కుచెదరకుండా కట్టారని ప్రశంసించారు. అలాగే దేవాలయ ప్రాంతాన్ని మంరింత అభివృద్ధి చేసేందుకు మరో 21 ఎకరాల భూ సేకరణ కూడా చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది.రామప్ప నుంచి లక్నవరం మీదుగా జంపన్న వాగులో నిరంతరం గోదావరి నీటిని పారించేలా అవసరమైన చెక్‌డ్యాంల నిర్మాణాలకు ఆమోదం లభించింది. దీనివల్ల జంపన్న వాగులో 365 రోజులు నీళ్లు ఉంటాయని మంత్రులు తెలిపారు. ఆర్ అండ్ బీ ఆధ్వర్యంలో హ్యామ్ రోడ్స్‌కు సంబంధించి రూ.11,334 కోట్ల అంచనాతో 6వేల కి.మీ., పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రూ.6 వేల కోట్లతో 9వేల కి.మీ., రోడ్ల నిర్మాణం చేపడుతున్నామనీ, వచ్చే రెండేండ్ల తర్వాత రాష్ట్రంలో మట్టిరోడ్లు కనిపించవని తెలిపారు. హైదరాబాద్‌లోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో ఎకో టౌన్ డెవలప్‌మెంట్‌కు టీజీఐఐసీకి 494 ఎకరాల భూమి కేటాయింపునకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# మీడియా పంచాయితీలోకి ప్రభుత్వాన్ని లాగొద్దు

ఖమ్మం **జనవరి 18 ప్రజావినికిడి**

ఎన్టీఆర్-వైఎస్సార్ స్ఫూర్తితో తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ రూ.2 కిలో బియ్యానికి కొనసాగింపుగా.. సన్నబియ్యాన్ని అమల్లోకి తెచ్చామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఇచ్చిన వైఎస్సార్ స్ఫూర్తితో పేదలకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని తెలిపారు. ఏప్రిల్ తర్వాత రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈసారి పట్టణ పేదలకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. చరిత్ర పునరావృతం అవుతుందని, 2034 వరకూ ఇందిరమ్మ రాజ్యమే ఉంటుందని అన్నారు.మీడియా గొడవల్లోకి ప్రభుత్వాన్ని లాగొద్దన్నారు. మంత్రులపై అభియోగాలొస్తే తనను వివరణ అడగాలని విజ్ఞప్తి చేశారు. గత ముఖ్యమంత్రిలా ఏకపాత్రాభినయం ఉండదని, మంత్రుల సమన్వయంతో తమ ప్రభుత్వం ఉమ్మడిగా ముందుకు సాగుతోందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏదులాపురం మున్సిపాల్టీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మం జిల్లా మున్సిపల్ ఎన్నికల సన్నాహక సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు నందమూరి తారకరామారావు అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. గత ప్రభుత్వంలో రేషన్‌కార్డు రావాలంటే ఉన్న వాళ్లలో ఎవరైనా చనిపోవాల్సి ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లక్షలాది రేషన్‌కార్డులు జారీ చేశామని తెలిపారు. ప్రతి పేదవానికీ రేషన్‌కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ దిమ్మెలు కూల్చినప్పుడే ఎన్టీఆర్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. వ్యవసాయానికి ఉచిత కరెంట్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని, రూ.1300 కోట్ల రుణమాఫీ, రైతులపై కేసులను ఎత్తివేశారని తెలిపారు.

వారి స్ఫూర్తితో రాష్ట్రంలోని 52 లక్షల మంది పేదల ఇండ్లకు 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్ అందిస్తున్నామని తెలిపారు. 2004 నుంచి 2014 వరకు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించామన్నారు. గత ప్రభుత్వ పదేండ్లకాలంలో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఒక్కరికైనా వచ్చిందా అని ప్రశ్నించారు. గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఎన్టీఆర్-వైఎస్ఆర్‌ను ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు.

# రౌడీయిజం, అరాచకాలను ఉపేక్షించబోం..!

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

**ఏపీ రాజధాని అమరావతే**

రాజధానిపై ఐదేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ఐదేళ్లుగా మన రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిలో బతికాం. మూడు రాజధానులంటూ గందరగోళం సృష్టించారు. కానీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మూడు రాజధానుల నినాదం ఎక్కడైతే బలంగా వినిపించారో, అక్కడి ప్రజలు కూడా ఎన్డీయే అభ్యర్థులనే గెలిపించారు. ఇకపై ఎలాంటి అనుమానాలకు తావులేదు. ఎవరైనా ఏపీ రాజధాని ఏది అని అడిగితే, మనమంతా గర్వంగా, కాలర్ ఎగరేసి 'అమరావతి' అని చెప్పుకుందాం. ఇది మనందరి రాజధాని, ప్రజా రాజధాని, దేవతల రాజధాని" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

**యుగపురుషుడికి నివాళి**

ఎన్టీఆర్ తెలుగు జాతి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ఏకైక నాయకుడని చంద్రబాబు కొనియాడారు. "ఎన్టీఆర్ మనకు భౌతికంగా దూరమై 30 ఏళ్లు గడిచినా, ఆయన స్ఫూర్తి మనతోనే ఉంది. ఒకప్పుడు మదరాసీలుగా పిలవబడిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆయన ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తుకు తీసుకెళ్లారు. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన యుగపురుషుడు ఆయన. విద్యావంతులను, మేధావులను రాజకీయాల్లోకి ఆహ్వానించి సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు" అని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు.

**ఎన్టీఆర్ బాటలోనే సంక్షేమం**

ఎన్టీఆర్ ప్రారంభించిన సంక్షేమ పథకాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తి అని చంద్రబాబు తెలిపారు. "ఆనాడు ఆయన రూ.2కే కిలో బియ్యం ఇచ్చి దేశంలో ఆహార భద్రతకు నాంది పలికారు. నేడు మేము అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నాం. ఆయన రూ.35తో ప్రారంభించిన పింఛనును ఇప్పుడు రూ.4 వేలకు పెంచి గౌరవంగా అందిస్తున్నాం. ఆయన చూపిన బాటలోనే పేదలకు పక్కా ఇళ్లు నిర్మిస్తున్నాం. ఇటీవల 3 లక్షల గృహ ప్రవేశాలు చేయించాం, ఉగాది నాటికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు చేయిస్తాం" అని వివరించారు.

**భూ హక్కులకు తిరుగులేని భరోసా**

ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. నాడు ఎన్టీఆర్ భూ రికార్డుల్లో పారదర్శకత కోసం మునసబు, కరణం వ్యవస్థను రద్దు చేస్తే, గత పాలకులు కొత్త అధికారులను సృష్టించి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు. వారి కుట్రలను భగ్నం చేశాం. రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా పూర్తిచేసి, బ్లాక్ చైన్, క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో భూ రికార్డులను ఎవరూ ట్యాంపర్ చేయకుండా పటిష్టమైన భద్రత కల్పిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు.

**అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యం**

రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని చంద్రబాబు అన్నారు. "దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వస్తున్నాయి. నిన్ననే కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. కానీ కొందరు దీన్ని కూడా 'క్రెడిట్ చోరీ' అని విమర్శిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం కోసం మేము 2,500 ఎకరాలు సేకరిస్తే, గత ప్రభుత్వం ఐదేళ్లు దాన్ని పక్కన పడేసింది. అమరావతిని స్మశానం అన్నారు. వారి క్రెడిట్ అంతా ఇసుక, మద్యం, మైనింగ్, డ్రగ్స్, గంజాయి మాత్రమే" అని ఆయన విమర్శించారు.

**జలయజ్ఞానికి పునరంకితం**

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. "ఎన్టీఆర్ హయాంలో తెలుగుగంగ, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు పునాది పడింది. మేము అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని జలకళతో నింపుతాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పూర్తి చేసి చూపిస్తాం. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం" అని ప్రకటించారు.

**శాంతిభద్రతలపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చంద్రబాబు హెచ్చరించారు. "రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. ఇప్పుడు కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. ముఖ్యంగా పల్నాడులో గిల్లికజ్జాలు పెట్టుకుని రెచ్చగొడుతున్నారు. ఇలాంటివి మా దగ్గర నడవవు. నా దగ్గర తోక తిప్పలేరు. రాజకీయ ముసుగులో అరాచకాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. పల్నాడును ప్రక్షాళన చేసి శాంతియుత ప్రాంతంగా మారుస్తాం" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు.

**కార్యకర్తలే బలం.. కేంద్రంతో సమన్వయం**

కోటి మంది కార్యకర్తలున్న టీడీపీకి దేశంలో ఏ పార్టీకి లేనంత బలముందని చంద్రబాబు అన్నారు. "కష్టకాలంలో జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలకు నా జీవితాంతం రుణపడి ఉంటాను. వారిని గౌరవంగా చూసుకునే బాధ్యత నాది" అని భరోసా ఇచ్చారు. జాతీయ రాజకీయాల్లో టీడీపీ ఎప్పుడూ కీలక పాత్ర పోషించిందని, ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని, తాము కూడా కేంద్రానికి అదే స్థాయిలో సహకరిస్తామని తెలిపారు. "దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా ఆకాంక్ష" అని తన ప్రసంగాన్ని ముగించారు.

# ప్రైవేట్ స్కూల్ ఫీజుల నియంత్రణకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

'తెలంగాణ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ స్కూల్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు-2025"ను సిద్ధం చేసింది. పురపాలక ఎన్నికల తర్వాత జరిగే కేబినెట్ సమావేశంలో ఈ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. నిబంధనల ప్రకారం, 8 శాతం కంటే ఎక్కువ ఫీజు పెంచాలనుకుంటే, ప్రభుత్వం ఏర్పాటు చేసే రాష్ట్రస్థాయి కమిషన్ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.అయితే, ప్రభుత్వ ప్రతిపాదనను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఏటా ద్రవ్యోల్బణం 5-6 శాతం పెరుగుతోందని, టీచర్ల జీతాలు, భవనాల అద్దెలు ఏటా పెరుగుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో రెండేళ్లకు ఒకసారి 8 శాతం పెంపు ఏమాత్రం గిట్టుబాటు కాదని స్పష్టం చేస్తున్నాయి. ఉన్నత విద్యా సంస్థల మాదిరిగా పాఠశాలల్లో యాజమాన్య కోటా వంటి అదనపు ఆదాయ మార్గాలు ఉండవని వారు గుర్తు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్నట్లుగా ఏటా ఫీజులు పెంచుకునే అవకాశం కల్పించాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై చర్చించేందుకు త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘంతో ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు భేటీ కానున్నారు. అటు తల్లిదండ్రులకు ఉపశమనం, ఇటు విద్యాసంస్థల మనుగడ మధ్య ప్రభుత్వం ఎలాంటి మధ్యేమార్గం కనుగొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# దావోస్ కు చంద్రబాబు బృందం పయనం...

(మొదటి పేజీ తరువాయి)

పయనమయ్యారు. ఢిల్లీ నుంచి ఈ రాత్రి 1.45 గంటలకు దావోస్ కు పయనమవుతారు. ఈ పర్యటనలో సీఎం వెంట మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పలువురు సీనియర్ అధికారులు ఉన్నారు.

జనవరి 19 నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో చంద్రబాబు అత్యంత బిజీగా గడపనున్నారు. మొత్తం 36 కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటారు. ఇందులో భాగంగా 16 మంది పారిశ్రామిక దిగ్గజాలతో వన్-టు-వన్ సమావేశాలు, 9 రౌండ్‌టేబుల్ సమావేశాలు, 3 దేశాల ప్రతినిధులతో ప్రభుత్వ స్థాయి భేటీలు జరగనున్నాయి. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, తయారీ, ఐటీ, ఫార్మా రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రపంచానికి వివరించి, పెట్టుబడులను ఆకర్షించడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం.ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు.. ఐబీఎం సీఈఓ అరవింద్ కృష్ణ, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఎన్విడియా వైస్ ప్రెసిడెంట్ కలిస్టా రెడ్‌మండ్, టాటా సన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్ వంటి వ్యాపార ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌఖ్ అల్ మర్రితోనూ భేటీ కానున్నారు.

ప్రపంచ వేదికపై రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేందుకు దావోస్‌లో వరుసగా రెండో ఏడాది కూడా 'ఏపీ లాంజ్' పేరుతో ప్రత్యేక పెవిలియన్‌ను ఏర్పాటు చేశారు. దావోస్‌కు వెళ్లే ముందు జ్యూరిచ్‌లో 20 దేశాల నుంచి వచ్చే ప్రవాస తెలుగువారితో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ పర్యటన ఖర్చులను ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఏపీఈడీబీ) భరిస్తోంది. జనవరి 23న సీఎం బృందం తిరిగి హైదరాబాద్ చేరుకుంటుంది.

# అదరం- బెదరం

## ట్రంప్ బెదిరింపులపై ఈయూ దేశాల మండిపాటు

గ్రీన్‌లాండ్‌తో ముడిపడిన సుంకాల విషయంలో అమెరికా, దాని యూరోపియన్ భాగస్వాముల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. దీంతో పశ్చిమ దేశాల మధ్య ఐక్యత విషయంలో అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ వివాదం చైనా, రష్యా దేశాలకు ఉపకరించవచ్చునని యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానాల అధిపతి కాజా కల్లాస్ హెచ్చరించారు. గ్రీన్‌లాండ్‌తో ముడిపడి ఉన్న పలు యూరోపియన్ దేశాలపై సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన అగ్రరాజ్యం మిత్రదేశాల మధ్య విభేదాలకు కారణమైంది.వాషింగ్టన్ : గ్రీన్‌లాండ్ భద్రత నిజంగా ప్రమాదంలో ఉంటే సమస్యను వాణిజ్య చర్చల ద్వారా కాకుండా నాటోలోనే పరిష్కరించుకోవాలని కల్లాస్ సూచించారు. ట్రంప్ విధించే సుంకాలు అట్లాంటిక్ రెండు వైపులా ప్రభావం చూపుతాయని చెప్పారు. అవి యూరప్, అమెరికాడరెండింటినీ పేదలుగా మారుస్తాయని, ఉమ్మడి శ్రేయస్సును దెబ్బతీస్తాయని తెలిపారు. అంతేకాక ఉక్రెయిన్‌పై రష్యా సాగిస్తున్న యుద్ధానికి ముగింపు పలకాలన్న లక్ష్యం నుంచి దూరమవుతామని అన్నారు. కాగా గ్రీన్‌లాండ్‌పై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేసిన హెచ్చరికలు ఆమోదయోగ్యం కావని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్ అభిప్రాయ పడ్డారు. 'భయపెట్టడం, బెదిరించడం వంటి చర్యలు మమ్మల్ని ప్రభావితం చేయలేవు. అది ఉక్రెయిన్‌లో కానీడగ్రీన్‌లాండ్‌లో కానీడప్రపంచంలో ఎక్కడైనా కానీ మేము అలాంటి పరిస్థితిని ఎదుర్కొంటాం.సుంకాల బెదిరింపులు ఎంతమాత్రం ఆమోద యోగ్యం కావు. ఈ విషయంలో యూరోపియన్లు ఐక్యంగా, సమన్వయంతో స్పందిస్తారు' అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎనిమిది యూరోపియన్ దేశాలకు చెందిన వస్తువులపై ఫిబ్రవరి 1వ తేదీ నుంచి కొత్తగా సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేసిన ప్రకటనపై ఈయూ దేశాలు మండిపడుతున్నాయి. ట్రంప్ ప్రకటన ప్రకారం బ్రిటన్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఫిన్లాండ్, నెదర్లాండ్స్, నార్వే దేశాలు సుంకాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ సుంకాలు అట్లాంటిక్ సముద్ర ప్రాంతాల సంబంధాలను దెబ్బతీస్తాయని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ దర్ లెయాన్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి వ్యతిరేకంగా ఐక్యంగా వ్యవహరించాల్సిన సమయంలో ఇలాంటి వాణిజ్య ప్రతీకార చర్యలకు పాల్పడడం సంబంధాలకు మరింత విఘాతం కలిగిస్తుందని యూరోపియన్ అధికారులు తెలిపారు.

# ఏపీ సమాచార కమిషన్‌కు కొత్త సారథులు...

## చీఫ్ కమిషనర్‌గా వజ్జా శ్రీనివాసరావు

మంగళగిరి**జనవరి 18 ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్‌టీఐ) కమిషన్‌కు ప్రభుత్వం కొత్త సారథులను నియమించింది. ప్రధాన సమాచార కమిషనర్‌గా (సీఐసీ) ప్రముఖ న్యాయవాది వజ్జా శ్రీనివాసరావును ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు.

శ్రీనివాసరావుతో పాటు మరో నలుగురిని సమాచార కమిషనర్లుగా నియమించారు. వీరిలో వి. శరత్ చంద్ర కల్యాణ చక్రవర్తి, గాజుల ఆదెన్న (అనంతపురం), ఒంటేరు రవిబాబు (కడప), పరవాద సింహాచలం నాయుడు (విశాఖపట్నం) ఉన్నారు. నియమితులైన వారంతా న్యాయవాద వృత్తికి చెందిన వారు కావడం గమనార్హం. ఈ కొత్త కమిషనర్లు మూడేళ్ల పాటు లేదా వారికి 65 ఏళ్లు వచ్చే వరకు (ఏది ముందైతే అది) పదవిలో కొనసాగుతారు.ముఖ్యమంత్రి అధ్యక్షతన, మంత్రులతో కూడిన సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సులకు గవర్నర్ ఆమోదం తెలపడంతో ప్రభుత్వం ఈ నియామకాలను ఖరారు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. ప్రస్తుతం కమిషన్‌లో ముగ్గురు సభ్యులు ఉండగా, తాజా నియామకంతో కమిషన్ బలం గణనీయంగా పెరిగింది. ఈ నియామకాలతో సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తుల పరిష్కారం వేగవంతం అవుతుందని, ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత మరింత పెరుగుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

# ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. "నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మగౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు.వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు" అని భట్టి విక్రమార్క అన్నారు.

# మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మీరు ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నప్పుడే బెంగాలీ భాషకు శాస్త్రీయ హోదా దక్కింది. బీజేపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వల్లే దుర్గా పూజకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా లభించింది. ఒక్క మోదీకి మాత్రమే బెంగాల్‌పై ఇంత ప్రేమ ఉంది' అని ఆయన పేర్కొన్నారు. బెంగాల్‌కు చెందిన రాజారామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, స్వామి వివేకానంద వంటి మహనీయులను జాతీయ స్థాయిలో గౌరవించింది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కేంద్ర పథకాలను బెంగాల్ ప్రజలకు అందకుండా టీఎంసీ ప్రభుత్వం అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. బెంగాల్ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని తొలగించాలో, వద్దో చెప్పాలని ప్రజలను మోదీ కోరారు. రాజకీయ ప్రయోజనాలు, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీఎంసీ ప్రభుత్వం చొరుబాటుదారులకు మద్దతు ఇస్తూ దేశ భద్రతను ప్రమాదంలోని నెడుతోందని మోదీ ఆరోపించారు. నకిలీ పత్రాలతో బెంగాల్‌లో నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను తరిమికొడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో రూ.830 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు ఢిల్లీ, వారాణసీ, చెన్నైలను కోల్‌కతాను అనుసంధానం చేసే మూడు అమృత్ భారత్ రైళ్లను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అస్సాంలోని కలియాబోర్‌లో మోదీ ప్రసంగిస్తూ అస్సాంలోకి పెద్దఎత్తున వచ్చిన చొరుబాటుదారులకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి భూములను అప్పగించిందని మండిపడ్డారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారికి దశాబ్దాల తరబడి రాష్ట్రంలో ఆశ్రయం ఇచ్చిందని ఆరోపించారు. 'చొరుబాటుదారులు జనాభా సమతుల్యతను దెబ్బతీస్తున్నారు. సంస్కృతిపై దాడి చేస్తున్నారు. యువత ఉద్యోగాలను లాక్కుంటున్నారు. ఇది అస్సాంతో పాటు దేశ భద్రతకు తీవ్రముప్పుగా పరిణమించింది' అని మోదీ పేర్కొన్నారు. చొరుబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా బీజేపీ ప్రభుత్వం అస్సాం సంస్కృతిని కాపాడుతోందన్నారు. నాగావ్ జిల్లాలో రూ.6,957 కోట్లతో చేపట్టనున్న కాజీరంగా ఎలివేటెడ్ కారిడార్‌కు శంకుస్థాపన చేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 18,**తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బేతి జగదీశ్వర్ రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.తెలుగుదేశం పార్టీ నాయకులు డివిజన్ మాజీ అధ్యక్షుడు బొడ్డు నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.అన్ని సామాజిక వర్గాలకు సముచిత న్యాయం కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనే అన్నారు.పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దుచేసి మాండలిక వ్యవస్థ ను తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు. హైదరాబాదును నలుమూలల అభివృద్ధి చేసిన ఘనత,నగరంలో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్,ఔటర్ రింగ్ రోడ్,ఐటి రంగాలను తీసుకొచ్చిన ఘనత టిడిపి పార్టీదే అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి పార్టీకి పునర్వైభవం వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎండి జాంగిర్ శ్రీనివాస్, ఎమ్మెస్ రావు,వెంకటేష్,శ్రీనివాస్ గౌడ్ ,నగేష్, దామోదర్,హరి, కోటేష్,శ్రీనివాసరావు, సరూర్ నగర్ డివిజన్ నాయకులు విజయేందర్, సత్తయ్య,లోకేష్, ఈశ్వరమ్మ,ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లోజు సల్వాచారి




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):జనవరి 18,** హస్తినాపురం జడ్పీ రోడ్ లో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు నెల్లో జు సల్వాచారి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీ విశ్వకర్మ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది అధ్యక్షులు వరంగంటి విష్ణుమూర్తి చారి. గౌరవ అధ్యక్షులు వెంకటాచారి,సంఘ వ్యవస్థాపకులు టీ బ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు మధుచారి,ప్రధాన కార్యదర్శి ఎల్ రవీంద్ర చారి,మరో ప్రధాన కార్యదర్శి ఎం వెంకటాచారి,కోశాధికారి శంకరాచారి,మరో కోశాధికారి ఎం కుమార్ చారి,గౌరవ సలహాదారు వి సత్యనారాయణ చారి, మరో గౌరవ సలహాదారు ఎం చంద్రమౌళి చారి,విష్ణు చారి తదితర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సభ్యుల గురించి మాట్లాడుతూ సంఘం యొక్క బాధ్యతలు అలాగే వారి యొక్క సంక్షేమం కోసం నిరంతరం అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు.

# చదువుతోపాటు క్రీడలతోనే మానసిక ప్రశాంతత

### సంగెం సర్పంచ్ గన్నోజు వేణుగోపాల్ చారి



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):జనవరి 18,** కేశంపేట్ మండలం సంగెం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహణ కోసం గన్నోజు వేణుగోపాల్ చారి ని ఆర్థిక సహాయం అడిగిన వెంటనే మరో ఆలోచన చేయకుండా స్థానిక నాయకుల ద్వారా నగదును అందజేయడం పట్ల గ్రామస్థులు అలాగే గ్రామ యువకులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా తన సహాయసహకారాలు ఉంటాయని తెలియజేశారు. క్రీడలతోపాటు చదువు కూడా చాలా ముఖ్యమని చదువు ఉంటే భవిష్యత్తులో అన్ని మన దగ్గరికి వస్తాయని అన్నారు. పేద విద్యార్థులకు ఏమైనా చదువు విషయంలో ఏమైనా ఆర్థిక ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహమ్మద్ షకీల్,వార్డు సభ్యులు సలీమ్ యువకులు అమర్,మహేందర్, వహీద్ మన్సూర్, రాజు,వంశీ, పురుషోత్తం,అనిల్, శ్రీశైలం,మహిపాల్, గౌస్ తదితరులు పాల్గొని క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.


# బాలాపూర్ లో జరిగే ధర్మ రక్షణ సభ కు భారీగా తరలి రావాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి



**ప్రజావినికిడి,(మహేశ్వరం):జనవరి 18,**బంగ్లాదేశ్ రోహింగ్యాలను వెంటనే ఇక్కడి నుంచి వెళ్లగొట్టాలని బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 24న శనివారం సాయంత్రం 2.30 ని కు బాలాపూర్ లో జరిగే ధర్మ రక్షణ సభ కు బాలాపూర్ అఖిల పక్షం పిలుపు మేరకు,బాలాపూర్ మొదలు రాష్ట్రంలోని రొంగ్యాలను గుర్తించి వెనకి పంపాలి, బంగ్లాదేశ్ ఆక్రమణ దారులను తిరిగి పంపాలి,బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆరి కట్టాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పెద్దలను కలుస్తాం సమస్యలను విన్నవిస్తాం సభలో పలు సాదు సంతులు పాల్గొంటారు. కార్యక్రమములలో బిజెపి,కాంగ్రెస్ , బిఆర్ఎస్ కులసంఘాల ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలుపుతూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గణేష్ సేన

# భారతీయ సంస్కృతి సంప్రదాయాలను చిన్నప్పటి నుండే పిల్లలకు నేర్పించడం అభినందనీయం: ఉప్పల్ సీఐ భాస్కర్..







**ప్రజావినికిడి,(ఉప్పల్):**హైదరాబాద్ ఉప్పల్ శిల్పారామం లో స్మరణ,ఎస్ఎస్ డ్యాన్స్ అకాడమీ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నాట్య గురువులు ప్రియాంక కృష్ణచైతన్య,శశికిరణ్ ల ఆధ్వర్యంలో అరవై అయిదు మంది డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి..ఈ కార్యక్రమానికి ఉప్పల్ సీఐ భాస్కర్ ముఖ్య అతిథులుగా పాల్గొని చిన్నారుల ప్రదర్శనలు తిలకించి వారిని అభినందించి వారికి షీల్డులు,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా సీఐ భాస్కర్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించడంలో భరతనాట్యం, కూచిపూడి లాంటి ప్రదర్శనలు ఎంతో దోహదం చేస్తాయనీ , చిన్న వయసులోనే ఇలాంటి ప్రదర్శనలు ఇవ్వడం ఎంతో అభినందనీయం అని అన్నారు.తమ ఇద్దరు పిల్లకు కూడా సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారనీ , మన పిల్లలకు కల్చరల్ యాక్టివిటీస్ పైన ప్రోత్సహిస్తే మన సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించినట్లు అవుతుందని అన్నారు.స్మరణ డ్యాన్స్ అకాడమీ గురువు ప్రియాంక, ఎండి కృష్ణ చైతన్య, ఎస్ఎస్ డ్యాన్స్ అకాడమీ నాట్య గురువు షషి కిరణ్ లు మాట్లాడుతూ,తమ అకాడమీల నాలుగవ వార్షికోత్సవాల సందర్భంగా అరవై అయిదు మంది విద్యార్థులు వివిధ రూపాలలో ఇరవై రెండు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వడం జరిగిందనీ, తల్లిదండ్రులు తమ పిల్లలను సాంస్కృతిక అంశాల పట్ల ప్రోత్సహించడం వల్లనే భారతీయ సంస్కృతి సంప్రదాయాల పట్ల ఆసక్తి నెలకొంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు స్రవంతి,శ్రీవాణి, సుష్మిత,కళాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులు చట్టసభల్లో సత్తా చాటాలె

**ఎమ్మెల్యేలు, ఎంపీలయ్యేందుకు రాజకీయ పోరాటం చేయాలి.**

**ఏఐబీఎస్పీ జాతీయ సమన్వయకర్త పూర్ణచంద్రరావు పిలుపు.**

**కుమ్మరి సామాజిక వర్గ సర్పంచులకు అభినందనసభ**



**(హైదరాబాద్):జనవరి 18ప్రజావినికిడి,**
పక్క రాష్ట్రాల్లో కుమ్మరి సామాజిక వర్గం నాయకులు ఎమ్మెల్యేలు,ఎంపీలు, మంత్రులుగా చట్ట సభల్లో రాణిస్తున్నారని, తెలుగు రాష్ట్రాల్లో కూడా సర్పంచ్‌లు, ఎంపీటీసీలుగా ఆగిపోకుండా చట్టసభల్లో సత్తా చాటేందుకు రాజకీయ పోరాటం చేయాలని ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ (ఏఐబీఎస్పీ) జాతీయ సమన్వయకర్త , మాజీ డీజీపీ డాక్టర్ జె. పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. ఆదివారం హైదరాబాద్ నాగోల్‌లోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌లో నూతనంగా ఎన్నికైన కుమ్మరి సామాజిక వర్గ సర్పంచులకు అభినందనసభ ఏర్పాటు చేశారు.ఈ సభకు పూర్ణచంద్రరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చి 8 దశాబ్ధాలు కావొస్తున్నా.. కుమ్మరులు చట్టసభల్లో ఇంతవరకు అడుగుపెట్టకపోవడంపై ఆలోచించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి జనాభా దామాషా ప్రకారం లెక్క తీసుకుంటే 18 మంది కుమ్మరులు ఎమ్మెల్యేలు కావాలి. కానీ ఒక్కరూ కాలేకపోయారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు జరిపిన సమగ్ర కుటుంబ సర్వేలో 100 మందిలో ఒక కుమ్మరి కులస్తుడు ఉంటే.. 300 మందిలో ఒక వెలమ కులస్తుడు ఉన్నారన్నారు.కానీ కుమ్మరులలో ఒక్కరు కూడా ఎమ్మెల్యే కాకపోగా వెలమ కులస్తుల్లో మాత్రం 13 మంది ఎమ్మెల్యేలుగా చట్టసభల్లో అడుగుపెట్టారన్నారు. కానీ ఇప్పటి వరకు ఒక్క కుమ్మరి కులస్తుడు కూడా ఎమ్మెల్యే కాలేకపోయారు.అదే విధంగా రాష్ట్రంలో 200 మందికి ఒక్కరు కమ్మ కులస్తులు ఉన్నారు.వారు కూడా అసెంబ్లీలో ప్రస్తుతం నలుగురు ఎమ్మెల్యేలు ఉన్నారు. కుమ్మరులలో సగం కూడా లేని కమ్మ కులస్తులు నలుగురు ఎమ్మెల్యేలు ఎట్లా అయ్యారో ఆలోచించాలన్నారు. కులసంఘాలు ఏర్పాటు చేసి శాలివాహనులు, ప్రజాపతులు అని పేరు పెట్టుకున్నా.. అసెంబ్లీలో అడుగు పెట్టేవరకు కుమ్మరులు కుండలు చేసుకునే వారే అంటారు తప్పా.. ప్రజాపతులు కాలేరని పూర్ణచంద్రరావు స్పష్టం చేశారు. కుమ్మరులు ఆదిపత్య కులాల పార్టీలకు ఊడిగం చేయకుండా మనకు రాజ్యాధికారం అందించే పార్టీలను ఎంచుకుని రాజకీయ పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# పెద్దరేవల్లి గ్రామంలో శ్రీ హేమ స్టోన్ కంపెనీ నిర్వాకం,

## పరిసర ప్రాంతాలపై దట్టంగా కమ్ముకున్న స్టోన్ పౌడర్





**ప్రజావినికిడి,(జడ్చర్ల):** నియోజకవర్గంలోని బాలనగర్ మండలం పెద్దరేవల్లి గ్రామ ముఖద్వారంగా వెలసిన శ్రీ తిరుమలనాథ స్వామి గుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన పరిశ్రమ వల్ల పరిసర రైతుల పంట పొలాలపై వెధచిల్లుతున్నా స్టోన్ పౌడర్,శ్రీ హేమ మైక్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు పెద్దరేవల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన కంపెనీ వలన ఎంతో ఇష్ట ఆరాధ్య గ్రామ దైవం తిరుమలనాథ స్వామి గుట్ట అదేవిధంగా గ్రామం పైకి చుట్టూ ఉన్నటువంటి పంట పొలాల పైకి స్టోన్ పౌడర్,దుమ్ము దట్టంగా వదలడం జరుగుతుంది.దీని ద్వారా పరిసర ప్రాంత పాడి రైతులు,పంటలు,గుట్ట పైన జీవించే వన్య ప్రాణులకి,పశుపక్షాదులకి పూర్తిగా నష్టం జరుగుతుంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నది గుట్టని పూర్తిగా స్టోన్ పౌడర్ తో కప్పబడుతుంది.గుట్ట పైఎన్నో జీవరాశు లు నివాసం ఏర్పరుచుకొని జీవించడం జరుగుతుంది ఇలాంటి కంపనీ వల్ల అనేక వన్య ప్రాణులు వలస వెళ్లి పరిస్థితి ఏర్పడింది.ఇది భవిషత్తు రోజులలో ఎంతో ప్రమాదకరం చుట్టూ 2 కిలోమీటర్ల వరకు ఎలాంటి పంటలు వేసిన చేతికొచ్చేలా కనపడట్లేదాని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకి శ్వాసకోశ వ్యాధులు రావడం ఖాయం కావున దీనిపై మైనింగ్ శాఖ అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరడం జరుగుతుంది.

# మద్యం తాగి వాహనాలు నడపొద్దు..

### కొత్తూరు సీఐ నర్సయ్య.. - కొత్తూరులో రోడ్డు భద్రత వార్షికోత్సవాలు..





**ప్రజావినికిడి(కొత్తూరు)**
వాహనదారులు మద్యం తాగి వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కొత్తూరు సీఐ నర్సయ్య అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీలోని కూరగాయల మార్కెట్లో,మెయిన్ రోడ్డుపై సిబ్బందితో వాహనదారులకు పలు అంశాల పైన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ నర్సయ్య మాట్లాడుతూ,డ్రైవింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు.డ్రైవింగ్ చేసేవారికి తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు వాహనం పత్రాలు ఉండాలని సూచించారు.అతివేగంగా వాహనం నడపవద్దని రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.ఇక మీదట వాహనం నడిపేటప్పుడు మద్యం సేవించమని హెల్మెట్ ధరిస్తామని అత్యధికంగా నడపమని ప్రతిజ్ఞ చేశారు.ఒకవేళ మద్యం తాగి వాహనం నడిపినట్లయితే ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉంటుందని కాబట్టి కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలు జాగ్రత్తగా నడపాలని కొత్తూరు సీఐ నర్సయ్య సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గోపాలకృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి ఎన్టీఆర్

**టిడిపి సీనియర్ నేత,ఫరూక్ నగర్ మండల మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి**

**షాద్ నగర్ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఘనంగా 30వ వర్ధంతి నివాళి**

**వర్ధంతికి హాజరైన తెలుగుదేశం శ్రేణులు**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
కారణజన్ముడు,యుగ పురుషుడు,పేదల పెన్నిధి,'అన్న' నందమూరి తారక రామారావు అని టిడిపి సీనియర్ నేత, ఫరూక్ నగర్ మండల మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి తెలిపారు.షాద్ నగర్ చౌరస్తాలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలుగు జాతిని ప్రపంచానికి పరిచయం చేసిన కథానాయకుడు, మహానాయకుడు నందమూరి తారక రామారావనీ పేర్కొన్నారు. కారణజన్ముడు,యుగ పురుషుడు,పేదల పెన్నిధి,'అన్న' నందమూరి తారక రామారావనీ ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని అభివర్ణించారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడన్నారు.కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు,పక్కా ఇళ్ల నిర్మాణం,రైతుకు విద్యుత్,మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శమని తెలిపారు.ఆయన వేసిన బాట అనుసరణీయని వివరించారు. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గంధం ఆనంద్, మాచవరం వెంకటయ్య గౌడ్ ప్రవీణ్ కుమార్ కందూరి అంజయ్య గౌడ్ ఎర్రోళ్ల లక్ష్మయ్య అప్పన్న భాస్కర్ రెడ్డి నందు భూపతిరెడ్డి దాసరి అనంతయ్య చిలకమర్రి కృష్ణయ్య ఆంజనేయులు విట్యాల పాష యాదయ్య గౌడ్ గంటల శంకరయ్య రమేష్ కొండన్నగూడ చీపిరి చంద్రశేఖర్ యాదవ్ యాదయ్య కురుమల బకని కృష్ణయ్య వెంకటయ్య యాదవ్ ఎర్రోళ్ల రామకృష్ణ ఎండి మహమ్మద్ వెంకటయ్య రంగపల్లి వీరేష్ గౌడ్ ఎర్రలారు బక్కని నరేష్ అశోక్గౌడ్ చిన్న అశోక్ బక్కని శీను బక్కని నవీన్ బక్కని విగ్నేష్ తదితర కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీ ఆర్యవైశ్య వాసవి మాత సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అమావాస్య అన్న ప్రసాద వితరణ

**ప్రజావినికిడి,(కొత్తపేట):**
కొత్తపేట్ పరిధి న్యూ నాగోల్ రోడ్ నెంబర్ 2 గాంధీ విగ్రహం వద్ద శ్రీ ఆర్యవైశ్య వాసవి మాత సేవ సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ ఆదివారం నాడు ఎంతో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన కార్పొరేటర్ పవన్ కుమార్,బిజెపి నాయకురాలు నందికొండ గీతారెడ్డి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు ఎర్రమళ్ళ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి నెల ఇదేవిధంగా అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఇక్కడికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఇందులో భాగంగా తమ కమిటీ ద్వారా అన్నదానమే కాకుండా విద్య,వైద్య ఆర్థికంగా ఆదుకునే విధంగా పేదలకు అందించాలని ఈ కార్యక్రమంలో సంకల్పించుకున్నామని పేర్కొన్నారు.ఈ అమావాస్య అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 700 మందికి పైగా పాల్గొన్నట్లు తెలిపారు. అట్లాగే ఈనెల 20వ తేదీ నాడు వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం 100 కళాశాలతో అన్నదాన కార్యక్రమంతో ఇదే ప్రాంతంలో ఘనంగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు.కావున భక్తులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం మిగతా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఇదేవిధంగా ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుకోవాలని దీంతోపాటు పేదలకు విద్య వైద్యం అందించాలని కమిటీ అధ్యక్షులు ఎర్రమళ్ళ శ్రావణ్ కుమార్ ని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సురేష్, సెక్రటరీ పచ్చిపులుసు శ్రీనివాస్,కాంసెట్టి శ్రీనివాస్,అతిధులు ఎల్వి కుమార్, మంచుకొండ సురేందర్,శ్రీకాకుళం శ్రీనివాస్,కమిటీ అడ్వైజర్ సుధాకర్, కుమార్ స్వామి, నారాయణ,తదితర కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# లీడర్ గౌస్ జానీ ఔదార్యం..

**దయచేసి ప్రజలకు విన్నవిస్తున్నా..**

**పారిశుద్ధ్యంపై గౌస్ జానీ ముందడుగు..**

**ఫరూక్ నగర్ వాసులకు పిలుపు..**

**వైర్లు కాల్చడం, జంతు కళేబరాలు ఇతర చెత్తచెదారాలు వేయొద్దు..**

**సొంత ఖర్చులతో గౌస్ జానీ పారిశుద్ధ పనులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ వెంచర్, నాగులపల్లి రోడ్డు వద్ద వైర్లు కాల్చి పర్యావరణాన్ని పాడు చేయడం,అనేక వ్యర్థ పదార్థాలను పడవేసిన సంఘటనలు మీడియా ద్వారా తిలకించిన మాజీ కోఆప్షన్ సభ్యులు యువ నాయకుడు గౌస్ జానీ ఈ వ్యవహారంపై వెంటనే స్పందించారు.తన అనుచరులతో కలిసి వెంకటేశ్వర కాలనీ వెంచర్ నాగులపల్లి రోడ్డు తదితర ప్రాంతాలలో ప్రత్యేక డోజర్,జేసిబి వాహనాలు పురమాయించి వెంటనే పారిశుద్ధ పనులు చేపట్టారు.

### ఫరూక్ నగర్ ను బధునాం చెయ్యొద్దు

ఫరూక్ నగర్ ప్రాంతం పూర్తిగా బదునాం అవుతుందని ఇక్కడ స్థానిక ప్రజలు పారవేస్తున్న చెత్తాచెదారం జంతువుల కల వివరాలు వైర్లు కాల్చడం తదితర పరిణామాలతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో నష్టం జరుగుతుందని దీనివల్ల ఈ ప్రాంతమే అప్రతిష్టపాలు అయ్యే అవకాశం ఉందని దయచేసి వెంటనే వీటిని ఆపేయాలి అంటూ స్థానిక నేత గౌస్ జానీ ముందడుగు వేశారు. సొంత ఖర్చులతో తన అనుచరులతో కలిసి పారిశుధ్య పనులు చేపట్టారు.ఇలా చెత్త వేయడం వైర్లు కాల్చడం వల్ల అనేక రోగాలు రుగ్మతలు అనారోగ్యం వస్తుందని ఇది ఎవరికి మంచిది కాదని అనవసరంగా ఇక్కడ చెత్త వేసి ఈ ప్రాంతం పేరు ఆ ప్రతిష్టపాలు చేయకూడదని గౌస్ జానీ సూచించారు. ముందు మన ఇల్లు వాడ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందని చెత్తాచెదారం ఉంటే మున్సిపాలిటీకి ఫిర్యాదు చేసి వెంటనే వారు పంపించిన ట్రాక్టర్లు వెయ్యాలని అంతేతప్ప ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయకూడదని గౌస్ జానీ సూచించారు.




## స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు

**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీ రాములు**



**ప్రజావినికిడి,(కొత్తూరు):**మండలంలోని తిమ్మాపూర్ నుండి గూడూరు,మక్తగూడ శివారు నానజిపూర్ వరకు హెచ్ఎండిఏ నిధుల నుండి రూ.5.75 కోట్లతో డబుల్ రోడ్డును షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీ రాములు మా గ్రామాలకు డబుల్ రోడ్డు మంజూరు. చేసినందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిమ్మాపూర్ మక్తగూడ మధ్య రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని నిర్మించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

## రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి

**:స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో రూ.22 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్ పనులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ,రోడ్డు నిర్మాణం పనులలో నాణ్యత పరిమాణాలు పాటించడం లేదని, కాంట్రాక్టర్ రోడ్డు క్యూరింగ్ సరిగా చేయడం లేదని, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో ఈ రోజు కార్పొరేటర్ అట్టి రోడ్లను పరిశీలించి రోడ్డు క్యూరింగ్ సరిగా చేయాలని,కాలనీ వాసులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు రాజు గౌడ్, నీళ్ల ఈశ్వరయ్య గౌడ్, ప్రకాశ్,ఉపేందర్, చందు,దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు..

**ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు నందమూరి తారక రామారావు..**

**గుదే వసంత రావు, కమ్మ సేవా సమితి అధ్యక్షులు ముఖ్య సలహాదారులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలుగు ప్రజల ఆరాజ్యుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 30 వ వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా షాద్ నగర్ కమ్మ సేవా సమితి అధ్యక్షులు ముఖ్య సలహాదారులు గుదే వసంత రావు మాట్లాడుతూ,తెలుగు ప్రజల ఆరాజ్య దైవం నందమూరి తారక రామారావు అని,ఆయన ఒక రాజకీయ ప్రభంజనం అన్నారు.బీసీ లకు రాజకీయ చైతన్యం తో పాటు రిజర్వేషన్లకు నంది పలికిన వ్యక్తి దేశంలో ఆయనే అని కొనియాడారు. తెలుగు జాతి గర్వం.. కాలాన్ని దాటి నిలిచిన మహానటుడు అని, నటనలో నవరసాలు, నాయకత్వంలో ధైర్యం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అన్న నందమూరి తారక రామారావు అని,ఆయన ఆదర్శాలు, సేవాభావం తరతరాలకు ప్రేరణగా నిలుస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు కొర్రపాటి శ్రీనివాస రావు, బండారుపల్లి నాగేశ్వర రావు,వట్టికొండ ఏరయ్య,కట్టా హరి, పేరం అనిల్,మలినేని సాంబశివరావు, పాతూరి బ్రహ్మయ్య, పాతూరి సత్యనారాయణ, పాతూరి రఘు, మలినేని శ్రీను,గుదే మానిష్,గుదే మస్తాన్ రావు,నువ్వుల నగేశ్వర్ రావు, వెంకటేశ్వర రావు, మల్లేశ్వర రావు, శాంతి,పూర్ణ,రమేష్, శ్రీను,రమణ తదితరులు పాల్గొన్నారు.





## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నత శక్తి శ్రీ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా వనస్థలిపురం పనామా వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ,రెండు తెలుగు రాష్ట్రాల్లో కోట్లనుకోట్ల అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు.ఎన్.టీ.ఆర్.భారతదేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించారు అని తెలిపారు.తెలుగుదేశం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి రావడం జరిగింది అని గుర్తు చేశారు.అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం.ఆయన వేసిన బాట అనుసరణీయం.మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్న అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,వనస్థలిపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్,మాజీ మార్కెట్ కమిటీ సభ్యులు అనిల్ చౌదరి,మాధవరం నర్సింగ్ రావు,కొడాలి గోపీ,లగ్గోని శ్రీధర్ గౌడ్,సతీష్,మనోజ్,
రాఘవేంద్రరావు ఎన్.టీ.ఆర్ అభిమానులు భారస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీకి ప్రగతి కాంతులు..

**రూ.2.90 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు.. - షాద్ నగర్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మున్సిపాలిటీలకు ప్రగతి వెలుగులు తెచ్చేందుకు రూ.2.90 కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.ఆదివారం షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం మంజూరైన నిధులతో పట్టణంలోని ఒకటవ వార్డులో రూ.42 లక్షలతో రెండు సిసి రోడ్లు,రెండవ వార్డులో రూ.లక్షతో కాలువ నిర్మాణం,ప్రభుత్వ జూనియర్ కళాశాలకు మీదుగా సిసి రోడ్డు, 9వ వార్డులో 35 లక్షలతో సిసి రోడ్డు, పదో వార్డులో 15 లక్షలతో మరో సిసి రోడ్డు,14 18 వార్డుల్లో 31లక్షలతో రెండు సిసి రోడ్లు,22వ వార్డులో పది లక్షలతో మరో సిసి రోడ్డు,27వ వార్డులో ఏడు లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. పనులకు త్వరలోనే శంకుస్థాపన చేసి వెంటనే ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.



# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు పండ్లు బ్రెడ్ ల పంపిణీ..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** సమసమాజ స్థాపనే ధ్యేయంగా పేద బడుగు వర్గాలను అత్యున్నత శిఖరాలకు అధిరోయింపజేసిన స్వర్గీయ ఎన్టీఆర్ అందరికీ ఆదర్శమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు.ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ చిత్తలూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లింగోజిగూడ డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ నందు ఉన్న మదర్ అండ్ ఫాదర్ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం వృద్ధులకు పండ్లు,బ్రెడ్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారాస నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి,మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వెంకటేష్,తిలక్ రావు,దయానంద్,శ్రీధర్,శేఖర్,సుధాకర్,నరేష్,కొండల్,పార్వతి వృద్ధాశ్రమ నిర్వాహకులు సుధాకర్ అధిక సంఖ్యలో బారాస పార్టీ నాయకులు తదితరులు హాజరయ్యారు.

# సంస్కార భారతికి.. జాతీయస్థాయి హారతి..

**జాతీయస్థాయి నాటక పోటీలకు మాకు స్వతంత్రం కావాలి బాలల నాటిక ఎంపిక..**

**ఈనెల 18 నుంచి వచ్చేనెల మూడు వరకు ఒంగోలులో జాతీయ స్థాయి నాటక పోటీలు..**

**ఈ నెల 23న ప్రదర్శించనున్న చిన్నారులు.. - చిన్నారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చిన టీవీ రంగయ్య**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పాఠశాలలో మొదలై.. పల్లె సీమను అలరించి..జిల్లా స్థాయికి చేరుకొని.. అక్కడ పురస్కారాలు అందుకొని.. రాష్ట్రస్థాయికి వెళ్లి.. నంది పురస్కారాన్ని చేజిక్కించుకొని.. ఇప్పుడు జాతీయస్థాయికి చేరుకుంది.. ఓ ఉపాధ్యాయుడి అత్యున్నత దర్శక ప్రతిభ..చిన్నారుల అద్భుతమైన అభినయం.. విపరీతంగా ఆకట్టుకుంటూ విజయవంతంగా ముందుకు సాగుతోంది.సంస్కార భారతి సాంస్కృతిక ప్రస్థానానికి హారతి పడుతోంది.ఆనాటిక పేరు మాకు స్వతంత్రం కావాలి..అవును గతంలో ఎంతో పేరు తెచ్చుకొని నంది పురస్కారాన్ని సైతం అందుకున్న ఈనాటిక ప్రస్తుతం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నాటిక పోటీలకు ఎంపికైంది. ఈనెల 18 నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకు జరిగే ఈ నాటక పోటీల్లో ఈనెల 23వ తేదీన సత్యసాయి హై స్కూల్ కు చెందిన బాలికలు పాల్గొంటున్నారు. తెలుగు రాష్ట్రాలలో దాదాపు 75 నాటకాలను పరిశీలించి 17 నాటికలను ఎంపిక చేయడం జరిగిందని, అందులో తమ నాటిక కూడా ఉండడం సంతోషాన్ని ఇచ్చిందని విశ్రాంత ఉపాధ్యాయుడు, ఈ ఈనాటికకు దర్శకుడు టీవీ రంగయ్య తెలిపారు. ఈనాటికను ఇటీవల కూడా తాడేపల్లిగూడెం, హైదరాబాద్ లోని శిల్పారామం,కూకట్ పల్లి,మహబూబ్ నగర్,కర్నూలు ప్రాంతాలలో ప్రదర్శించి కళా ప్రముఖుల ప్రశంశలు అందుకున్నామని వివరించారు.పలు రాష్ట్రాలలో ఇప్పటికే ఈ నాటకం ఎంపికై పురస్కారాలు అందుకుందని వెల్లడించారు.చిన్నారి కళాకారులు పి.వర్షిణి, సి.యశ్విత,యోషిత, వైష్ణవి,వేద,శ్రీ సింధు, బిందు,స్వచిత్ర ఈనాటికలో ప్రధాన పాత్రధారులని ఆయన వెల్లడించారు.

**చిన్నారులకు అభినందనలు..**

మాకు స్వతంత్రం కావాలి నాటిక ద్వారా జాతీయ స్థాయికి ఎంపికైన చిన్నారులను స్థానిక సత్య సాయి స్కూల్ స్టాఫ్ నాగలింగం,సుధాకర్, సంస్కార భారతి అధ్యక్షుడు శృంగారం శ్రీనివాస్,రంగనాథం, ప్రధాన కార్యదర్శి రవీందర్,శివశ్రీ దాస సత్యనారాయణ, మల్లికార్జున గౌడ, రమేష్,ఎమ్మెస్ ఆర్కే మూర్తి,ఎంవి నారాయణ,బెజుగం రమేష్ తదితరులు అభినందనలు తెలిపారు. చిన్నారులు జాతీయ స్థాయిలోనూ పురస్కారాన్ని పొంది విజేతలుగా తిరిగి రావాలని ఆశీస్సులు అందిస్తున్నట్లు వారు తెలిపారు.

# తెలుగు తెరకు దేవుడు.. జనం మెచ్చిన నాయకుడు..

**ఎన్టీ రామారావు సేవలు చిరస్మరణీయం..**

**ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో రక్తదానం..**

**రక్తదాతలను ప్రశంసించిన ఎమ్మెల్యే..**

**సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**ప్రజావినికిడి ,(షాద్ నగర్):** తెలుగు ప్రజలకు దేవుడు ఎలా ఉంటాడో తెలియదు.. కానీ తెలుగు తెరకు నిజమైన దేవుడు వారి దృష్టిలో ఒక్క ఎన్టీ రామారావు మాత్రమే.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.. రాజకీయ నాయకుడుగా కూడా జనం మెచ్చిన అద్భుతమైన నేత ఎన్టీఆర్ అని ప్రశంసించారు.పట్టణ శివారులోని బివి రావు నగర్ లో కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు జయంతి వేడుకలలో భాగంగా ఆయనకు నివాళులు అర్పించడంతోపాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ సినీతెరపై ఎలాంటి పాత్రలోనైనా ఇమిడిపోయే అద్భుతమైన నటుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన చేసిన సేవలు, పట్టుదల,క్రమశిక్షణ, నిజాయితీ నేటికీ నేతలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఆయన చేసిన ఎన్నో కార్యక్రమాల వల్లనే బలహీనవర్గాలు ఈరోజు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ప్రశంసించారు.బీసీల రాజకీయ సామాజిక ఎదుగుదల ఆయనతో పాటే మొదలైందని అన్నారు. ఆదర్శప్రాయుడుగా ఆయన ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉంటారని ప్రశంసించారు.

**సీసీ రోడ్డు ప్రారంభం..**

పట్టణ పరిధిలోని బివి రావు నగర్ లో సిసి రోడ్డు



పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,పౌల్ట్రీ ఫారాల ద్వారా ఉపాధి పొందుతున్న ఇక్కడి రైతులకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా అందిస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ అగునూరు విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చేగోరి రాఘవేందర్ రెడ్డి,అందేమోహన్, బాలరాజ్,కృష్ణారెడ్డి, గడ్డమీద రమేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**యువకుల రక్తదానం..**

ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని కమ్మ సమైక్య వేదిక ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా 35 మంది యువకులు రక్తదానం చేశారు.రక్తదానం అంటే మనిషికి ప్రాణం పోయడమేనని, ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన కమ్మ సమైక్య వేదిక సభ్యులు అభినందనీయులని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. కమ్మ సమైక్యవేదిక అధ్యక్షులు మనవ సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి మాకినేని వెంకటనారాయణ, కోశాధికారి కాప్రా





వెంకటేశ్వరరావు, మదమంచి ఆనందరావు, కాపారామారావు, వైకుంఠ సాంబశివరావు, పాములపాటి మల్లికార్జునరావు, మక్కపాటి మల్లేశ్వరరావు, సింగారావు,కాటూరి సీతారామారావు, కిలారు కుప్పు స్వామి, ధనాల బాలయ్య చౌదరి,అమర్నాథ్, బండ్ల శివ నాగమల్లేశ్వరరావు, నువ్వుల శ్రీనివాసరావు, నంబూరి ప్రసాద్, మండవ విజయ్, హనుమంతరావు, కూకట్ల శివ నాగేశ్వరరావు, బండారి సతీష్, మండవ వెంకటరమణ, నాగరాజు,వైకుంఠ మధు,కోపా కోటేశ్వరరావు,ఈదర సత్యనారాయణ, వైకుంఠ శరత్ బాబు, బ్రమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బల ప్రదర్శనలు చూపిస్తే టికెట్ ఇవ్వము..



## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టీకరణ..

**షాద్ నగర్ మున్సిపల్ ను చేజిక్కించుకుంటాం.**

**పార్టీకి పనిచేసిన వారికి కాంగ్రెస్ టికెట్..**

**అవినీతిపరులకు నిజాయితీపరులకు మధ్య జరిగే పోరాటం ఇది..**

**గత బిఆర్ఎస్ మున్సిపాలిటీ పాలనపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంచలన వ్యాఖ్యలు..**

**రాజకీయాలు చేయం.. సత్తా తోనే గెలుస్తాం..**

**మున్సిపాలిటీలో ఎవరి ఇల్లు కూల్చం, ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయం..**

**మున్సిపాలిటీలో ఎవడైనా డబ్బులు అడిగితే నన్ను ప్రశ్నించండి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి రాజకీయాలకు ఆస్కారం ఇవ్వమని, నిజాయితీతో గెలుస్తామని,సత్తా చాటుతామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.ఆదివారం షాద్ నగర్ మీడియా ప్రతినిధులతో.. ఎన్నికల విషయంలో మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెపుతూ టికెట్ల కేటాయింపు విషయంలో బల ప్రదర్శన చేసే నాయకుల కన్నా, వార్డులో ఉండి నిరంతరం పనిచేసే వారికే ప్రాధాన్యతను ఇస్తామని వెల్లడించారు. మున్సిపల్ చైర్మన్ పీఠం ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు.గత ఎన్నికల్లో నమ్మి అధికార పీఠాన్ని ఇచ్చిన వార్డుల అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది ఏమీ లేదని, అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లోనే తాము ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. ఈ విషయం వార్డుల్లో ఉండే ప్రజలందరికీ తెలుసు అని ఆయన స్పష్టం చేశారు.ప్రజలు కచ్చితంగా తమవైపే ఉంటారని ఆయన నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

**ఎవరైనా డబ్బులు అడిగితే నన్ను ప్రశ్నించండి**

మున్సిపాలిటీలో ఎవరైనా ప్రజల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే వారు ఎంతటి వారి అయిన తన దృష్టికి తీసుకురావాలని తనను ప్రశ్నించాలని అలాంటి వాటికి తాను దూరమని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ స్పష్టం చేశారు.జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన ఈ మాటను స్పష్టం చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గత మున్సిపాలిటీ పాలకులు ఎన్ని అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు పట్టణ ప్రజలకు తెలుసని అన్నారు.ముఖ్యంగా గత పాలకుల మాదిరిగా తమ ప్రభుత్వం హయాంలో ఎవరి ఇండ్లు కూలగొట్టమని,ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయమని, కంకర పోసి కమిషన్లు అడగమని అన్నారు. నిష్పక్షపాతమైన ప్రజా పరిపాలన అందిస్తామని వసూళ్లకు పాల్పడేవారిని ఉపేక్షించమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నిజాయితీగా ప్రజాసేవకు కట్టుబడిన వారికి మాత్రమే కాంగ్రెస్ బిఫార్మ్ ఇస్తామని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నేతలు మహమ్మద్ అలీ ఖాన్ బాబాయ్,అగునూరు విశ్వం,తదితరులు పాల్గొన్నారు.

# మూడు మండలాలు.. ముచ్చటగా 10 కోట్లు..

**తిమ్మాపూర్- గూడూరుల మధ్య డబల్ రోడ్డు..**

**కేశంపేట మండలం పాటిగడ్డలో వంతెన..**

**కొందుర్గు మండలంలో ఆగిర్యాల-కొల్లూరు మధ్య రహదారి**

**మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**షాద్ నగర్ మీడియా సమావేశంలో ప్రకటన..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ నియోజకవర్గంలోని మూడు మండలాలకు ముచ్చటగా అభివృద్ధి పనుల నిమిత్తం 10 కోట్ల రూపాయలు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంజూరు చేశారు.ఆదివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలంలో తిమ్మాపూర్ నుంచి నానాజీపూర్ మీదుగా గూడూరు వరకు బిటి రోడ్డు ను రూ.5.75 కోట్లతో నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కేశంపేట మండలంలో గ్రామస్తులు ఎప్పటి నుంచి అడుగుతున్న వంతెన నిర్మాణాన్ని 2.25 కోట్లతో చేపడుతున్నట్లు వెల్లడించారు.ఇక కొందరుకు మండలంలో



ఆగిరియాల ఎస్సీ కాలనీ నుంచి కొల్లూరు వరకు రహదారి నిర్మాణానికి రెండు కోట్ల కేటాయించినట్లు వెల్లడించారు. ఎందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని త్వరలోనే రహదారి నిర్మాణాలు పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు.

**చిత్తశుద్ధితో ప్రగతి.. :ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

నియోజకవర్గ ప్రగతికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వేర్లపల్లి శంకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్-గూడూరు మధ్య రహదారిని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగిందన్నారు.కానీ తర్వాత




అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు గంప మట్టిని కూడా పోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా పాటి గడ్డ వంతెన కోసం గ్రామస్తులు ఎప్పటినుంచో అడుగుతున్నారని, అందుకే ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు వెంటనే మంజూరు చేయించడం జరిగిందని వెల్లడించారు. కొందురు మండలం పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేష్,పాటిగడ్డ సర్పంచ్ అఖిల్,నిద్ర వెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్,రాందాస్ శ్రీరాములు గూడూరు దయానంద్ బాల శౌరి రెడ్డి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బకాయిలు చెల్లించి ఉద్యోగులకు నిజమైన సంక్రాంతినిచ్చాం

**అమరావతి, జనవరి 18:** తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడటానికే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తెలిపారు. అప్పట్లో 'మదరాసి' అని అవహేళన చేస్తే తెలుగుజాతి ఒకటుందని ప్రపంచానికి గుర్తుచేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు నివాళులర్పించారు.అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ రాకముందు చదువు లేని వ్యక్తులే రాజకీయాల్లో ఉండేవారని గుర్తు చేశారు. చదువుకున్నవారికే ఎన్టీఆర్ అధిక ప్రాధాన్యం ఇచ్చేవారని పేర్కొన్నారు. త్వరలో మరో 700 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉగాదికి మరో 5 లక్షల గృహ ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. సమర్థవంతంగా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చినమాట ప్రకారం.. ఈ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. మన పూర్వీకుల



భూమికి గత పాలకుల ఫొటోలు పెట్టుకున్నారని ఈ సందర్భంగా చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఎక్కడికి వెళ్లినా.. 80 శాతం ఫిర్యాదులు భూములపైనే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేశారు. కొంత మంది క్రెడిట్ చోరీ అని మాట్లాడుతున్నారని.. రూ.700 కోట్లు ఖర్చుపెట్టి సర్వే రాళ్లపై వాళ్ల ఫొటోలు వేసుకున్నారంటూ వైసీపీ అధినేత జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించి.. నిజమైన సంక్రాంతి ఇచ్చామన్నారు. దేశంలో వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాయని వివరించారు.ఎన్టీఆర్ వచ్చాకే కృష్ణా మిగులు జలాల్లో మనకు హక్కు ఉందని స్పష్టం చేశారని సీఎం గుర్తుచేశారు. రాయలసీమకు నీళ్లు ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందని ఎన్టీఆర్ చెప్పారన్నారు. ప్రధాని మోదీ నాయకత్వానికి పూర్తిగా సహకరిస్తూ.. కీలకపాత్ర పోషిస్తున్నామన్నారు. ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదన్న ఆయన.. దేశం, రాష్ట్రం బాగుండాలనే కోరుకున్నామని అన్నారు. గొంతు మీద కత్తి పెట్టి టీడీపీని వీడమంటే.. ప్రాణాలు వదిలే కార్యకర్తలు ఈ పార్టీలో ఉన్నారని చంద్రబాబు చెప్పారు.

# బలహీన వర్గాల వారిని నాశనం చేసిన జగన్

**అమరావతి, జనవరి 18:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండగను వైభవంగా జరుపుకున్నారని.. కానీ వైసీపీ నేతలు మాత్రం ఇంకా సైకో ఆలోచనల్లోనే ఉన్నారని రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. ఆదివారం రాజధాని అమరావతిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చిత్రసీమతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సీఎంగా ఎన్టీఆర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు.మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. వైసీపీ నేతల వైఖరిని ఎండగట్టారు. శవ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ మారిందంటూ ఆ పార్టీపై నిప్పులు చెరిగారు. సీఎం చంద్రబాబు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. ఆదివారం దావోస్ పర్యటనకు సీఎం చంద్రబాబు వెళ్తున్నారన్నారు. చంద్రబాబు ఆలోచనలు ఎపుడు రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంపైనే ఉంటాయని అనగాని అన్నారు.వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా.. జంతు బలులు చేశారని మంత్రి విమర్శించారు. నాయకుడికి ఏది నచ్చుతుందో అదే వైసీపీ వాళ్లు చేశారని.. అది వారి నైజమని అభివర్ణించారు. గత ప్రభుత్వంలో సబ్ ప్లాన్ నిధులు తీసివేశారన్నారు. బలహీనవర్గాల వారిని నాశనం చేశాడంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. మహిళలను జగన్ ప్రభుత్వం కించపరిచిందంటూ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తోందని కుండబద్దలు కొట్టారు. ఎపుడో జరిగిన జల్లికట్టు ఫొటోలు, వీడియోలను వైసీపీ సైకోలు ట్రోల్ చేశారని గుర్తుచేశారు. పల్నాడులో రెండు కుటుంబాల మధ్య జరిగిన వివాదాన్ని పార్టీకి అంటగట్టేందుకు వైసీపీ పాకులాడిందని చెప్పారు. తప్పుచేసిన వారిని కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని మంత్రి




పేర్కొన్నారు. సినీ, రాజకీయ చరిత్రలో ఎన్టీఆర్ విప్లవం: మంత్రి నారాయణసినీ, రాజకీయ చరిత్రలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ ఓ విప్లవం సృష్టించారని మున్సిపల్ శాఖా మంత్రి పి.నారాయణ తెలిపారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి నారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అందరికీ కూడు, గూడు, గుడ్డ ఉండాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ అనేక పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. ఆయన చేపట్టిన పథకాలను నేటికీ కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. మంచి నాణ్యతతో కూడిన బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేస్తున్నామని వివరించారు. ఎంతో మంది యువకులకు రాజకీయాల్లో ప్రవేశం కల్పించారని గుర్తు చేశారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవం నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తెలుగు ప్రజల రోషాన్ని, పౌరుషాన్ని ప్రపంచానికి చాటారన్నారు. దేశ రాజకీయాల్లో సమూలమైన మార్పులు తెచ్చి.. తద్వారా చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.ఎన్టీఆర్ మనకు దూరమై 30 ఏళ్లు అవుతున్నా.. ఇప్పటికీ ప్రజలు ఆయన సేవలు మరువలేదని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ బాటలోనే టీడీపీ కార్యకర్తలు నడుస్తున్నారని ఆమె వివరించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. వందలాది మంది రక్తదానం చేశారు.తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి గొంతుకనిచ్చిన అసాధారణ నేత ఎన్టీ రామారావు అని హోంమంత్రి వంగలపూడి అని అభివర్ణించారు. అసాధ్యం అనుకున్న దాన్ని సాధ్యం చేసి చూపిన అసామాన్య నాయకు డంటూ ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించారు. ఎన్టీఆర్ అంటే ఈ తరానికి పుస్తకాలలో చదివిన చరిత్ర కాదని.. చిన్నప్పటి నుంచీ వారిపై ప్రభావం చూపిన మహా వ్యక్తి అని పేర్కొన్నారు. తెరమీద ఆయన్ను దేవుడిగా చూసినవాళ్లు.. రాజకీయాల్లోకి వచ్చాక కూడా అలాగే పూజించారని వివరించారు.ఆత్మగౌరవం అనేది అప్పుడో రాజకీయ నినాదం మాత్రమే కాదు.. ఎన్టీఆర్ ఢిల్లీని ఢీకొట్టిన తీరు.. చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందని హోంమంత్రి వివరించారు. రాష్ట్రాలు తలవంచి నిలబడే కాలంలో తెలుగు ప్రజల తరఫున తలెత్తి నిలబడిన నాయకుడని ప్రశంసించారు. పేదవాడి ఆకలి గురించి మొదటిసారి ఆలోచించింది ఎన్టీఆర్ ప్రభుత్వ కాలంలోనే అంటూ వివరించారు. ప్రస్తుతం.. మనం అమలుచేస్తున్న అమ్మ ఒడి, పేదవాడి ఇంటికి బియ్యం, ఆడబిడ్డల గౌరవం, గ్రామాలకు గుర్తింపు.. ఇవన్నీ స్కీమ్స్ కాదని.. ఎన్టీఆర్ ఆలోచన నుంచి వచ్చిన నిర్ణయాలని మంత్రి అనిత గుర్తు చేశారు. ప్రభుత్వం అంటే ప్రజలకు అండగా నిలబడే వ్యవస్థ అనే భావనను ప్రజలకు కలిగించింది ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్‌కు ఘన నివాళులు


**గుంటూరు జిల్లా:** టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్య రావు, స్థానిక ఎమ్మెల్యే నసీర్, ఏపీఐడీసీ ఛైర్మన్ దేగల ప్రభాకర్, ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహన్ కృష్ణతో పాటు పలువురు పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.భీమవరం.జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి ఏపీఐఐసీ ఛైర్మన్, టీడీపీ జిల్లాధ్యక్షుడు మంతెన రామరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారీగా టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిలకలూరిపేటలోలో.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా.. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఎడ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లావూ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కరిముల్లా, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలు.. ఆరు రోజుల పాటు జరుగనున్నాయి. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ జన్మదినం రోజున ముగియనున్నాయి. విశాఖ పట్నం.స్వర్గీయ ఎన్టీఆర్ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు పాలనలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ స్పష్టం చేశారు. అధికారం శాశ్వతం కాదు, దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మేలు జరగాలని ఎన్టీఆర్ ఆకాంక్షించారు. ఆయన స్థాపించిన టీడీపీలో తాను ఎంపీగా సేవలందించడం గర్వంగా ఉందన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పని చేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు నగరంలోని బీచ్ రోడ్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి విశాఖ ఎంపీ శ్రీ భరత్‌తోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, గణబాబు, వెలగపూడి రామకృష్ణ, ఎమ్మెల్సీ చిరంజీవి రావు, జిల్లా అధ్యక్షుడు పట్టాభితోపాటు భారీగా కార్యకర్తలు హాజరయ్యారు.గంటా శ్రీనివాసరావు.చలనచిత్ర రంగంలో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా తనదైన శైలిలో పాలన అందించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజలే



దేవాలయం అన్న సిద్ధాంతంతో ముందుకు వెళ్లారని చెప్పారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ దిగ్విజయంగా ముందుకు వెళుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలతోపాటు సిద్ధాంతాలను ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు.అనకాపల్లి జిల్లా.నర్సీపట్నంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు.కర్నూలు జిల్లా. పత్తికొండ మార్కెట్ యార్డు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్, టీడీపీ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీఆర్ జిల్లా..బీసీలకు మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ పెట్టిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వెల్లడించారు. రాయలసీమకు తాగునీరు సాగునీరు అందించిన భగీరథుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఏపీలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధితోపాటు పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనుల్లో పురోగతితోపాటు పరిశ్రమ ఏర్పాటుతో ఏపీ.. దేశంలోనే నెంబర్ వన్‌గా ఎదుగుతుందన్నారు. గొల్లపూడి, గుంటుపల్లి, కొండపల్లిలో.. ఎన్టీఆర్ 30వ వర్ధంతిని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఘనంగా నిర్వహించారు.శ్రీ సత్యసాయి జిల్లా.భారతదేశ రాజకీయాలలో ఒక సంచలంగా మొదలైన ప్రస్థానం ఎవరిదైనా ఉందంటే ఆల్ టైం రికార్డ్ ఎన్టీఆర్‌దేనని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కదిరి పట్టణంలో స్థానిక సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. టీడీపీ స్థాపించిన 90 రోజుల్లో అధికారంలోకి రావడం చారిత్రాత్మకమని అభివర్ణించారు. పటేల్, పట్వారి వ్యవస్థలకు చరమ గీతం పాడిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు పేరు మీద పేదలకు కిలో రూ. 2లకే బియ్యం అనేది జీవితంలో గుర్తుండిపోయే పథకమని పేర్కొన్నారు. అందుకే ఎన్టీఆర్ పూజ్యుడు చిరస్మరణీయుడని అభివర్ణించారు. రాజకీయ పార్టీలు.. సేవా కార్యక్రమాలు చేయడం అనేది టీడీపీ ఆవిర్భావం తర్వాతనే వచ్చాయని వివరించారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేద్దామంటూ పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# విశాఖలో మరో కీలక కార్యాలయం కేంద్ర హోం శాఖ నిర్ణయం

**విశాఖపట్నం:** విశాఖపట్నానికి మరో కీలక కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రానుంది. కేంద్ర హోం శాఖ పరిధిలో పనిచేసే ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో ఉత్తరాంధ్ర ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ ప్రక్రియల కోసం హైదరాబాద్, చెన్నై వంటి నగరాలపై ఆధారపడాల్సి వస్తుండగా, ఇకపై విశాఖ నుంచే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం విశాఖ విమానాశ్రయం దేశీయ ప్రయాణాలకు మాత్రమే పరిమితమై ఉంది. అంతర్జాతీయ విమానాలు ప్రారంభించాలంటే ఇమిగ్రేషన్ సదుపాయాలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో విశాఖలో ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కేంద్ర హోం శాఖ అధికారికంగా ఈ నిర్ణయం తీసుకోవడంతో అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయనున్నారు. విమానాశ్రయంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకంపై సంబంధిత శాఖలు దృష్టి సారించాయి. ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు కావడం వల్ల విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. అతివల డైరెక్షన్ లో అమ్మల జాతర.. నూతన మేడారం ట్రస్ట్ బోర్డ్ కమిటీవిదేశీ విమానాల నిర్వహణతో పాటు కార్గో సేవలు



కూడా విస్తరించే అవకాశం ఉంది. దీని వల్ల వ్యాపారం, పరిశ్రమలు, పర్యాటక రంగానికి కొత్త ఊపొస్తుందని అంచనా. ముఖ్యంగా ఐటీ, ఎగుమతులు, విద్యార్థుల విదేశీ ప్రయాణాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది.ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల ప్రజలు కూడా విశాఖ విమానాశ్రయాన్ని వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రావడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. మొత్తంగా విశాఖను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఇది మరో కీలక అడుగుగా అధికారులు పేర్కొంటున్నారు.

# రిజిస్ట్రేషన్లపై కీలక నిర్ణయం ఒక్కరోజులోనే మ్యూటేషన్

**అమరావతి, జనవరి 18:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏడాది ఆగస్టు నెలలో 'అర్బన్ ఆటో–మ్యుటేషన్ ఆఫ్ ప్రాపర్టీస్ల అనే కొత్త పథకాన్ని తీసుకువచ్చింది. రాష్ట్రంలోని సుమారు 17 మున్సిపల్ కార్పొరేషన్లలో దీన్ని ప్రారంభించింది. దీనికన్నా ముందు గ్రామీణ ప్రాంతాల్లో రూరల్ ఆటో మ్యుటేషన్ కార్యక్రమాన్ని అమలు చేసింది. దీని ద్వారా ఎవరైనా ఆస్తిని అమ్మాలన్నా, కొనాలన్నా, వారసత్వంగా పొందాలన్నా, లేదా




బహుమతిగా ఇవ్వాలన్నా, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారానే చేయించుకోవాలి. ఇలా చేస్తే, ప్రభుత్వ రికార్డుల్లో ఆస్తి వివరాలు వెంటనే అప్‌డేట్ అవుతాయి.గతేడాది ఆగస్టు 1 నుంచి 17 మున్సిపల్ కార్పొరేషన్లలో ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రారంభించిన 'ఆటోమేటిక్ మ్యుటేషన్ సిస్టం' మంచి ఫలితాలనిస్తోంది. ఈ కొత్త విధానం వల్ల నగరపాలక సంస్థల్లో ఆస్తుల రిజిస్ట్రేషన్లు జరిగిన రోజే పేరు మార్పు ప్రక్రియ కూడా పూర్తవుతోంది. ఈ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత గత ఐదు నెలల్లోనే రాష్ట్రంలో 23 వేల ఆస్తుల మ్యుటేషన్లు ఈ ఆటోమేటిక్ పద్ధతిలో పూర్తయ్యాయి. దీనివల్ల అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట పడటంతో పాటు, ఆస్తుల రిజిస్ట్రేషన్ల తర్వాత పేరు మార్పులో ఆలస్యం అవ్వడం లేదు.ఈ విధానం అమలు చేయడానికి ముందు, అంటే పాత పద్ధతిలో ఆస్తులు కొనుగోలు చేసినవారు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక, మున్సిపల్ కార్పొరేషన్లకు వెళ్లి ఆస్తిపన్ను దస్త్రాల్లో తమ పేరు మార్చుకోవడానికి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ఇందుకోసం అక్కడ సిబ్బంది మ్యుటేషన్ ఫీజుతో పాటు అదనంగా డబ్బులు అడిగేవారని, ఇవ్వకపోతే పేరు మార్పు ప్రక్రియను ఆలస్యం చేసేవారనే ఆరోపణలు ఉండేవి.

# కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా జరుపుకొందాం

**అమరావతి:** 'కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించి కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకుంది. ఈ నెల 20న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయాల్లో అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం' అని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేశ్ పేర్కొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి



ఏడాదే సీఎం చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా పెనుగొండలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వం 25 రాష్ట్ర పండుగలను ప్రకటిస్తే వాటిలో మూడు ఆర్యవైశ్యులకు చెందినవే ఉన్నాయి. ఇది కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఇచ్చిన గౌరవం. పొట్టి శ్రీరాములు పేరుతో స్మృతివనం నిర్మించాలని సీఎంని కోరగా స్పందించి అమరావతి నడిబొడ్డున 6.8 ఎకరాలను కేటాయించారు. మార్చి 16న పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు ప్రతీకగా 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించనున్నాం. పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మారుస్తూ ప్రభుత్వం జీవోను విడుదల చేసిందన్నారు.

# అధికారం ఉంటే ఒకలా లేకుంటే మరోలా




**అమరావతి:** 'సొంత ప్యాలెస్‌లకు రూ.వేల కోట్లు ఖర్చు చేసిన జగన్... ప్రజా రాజధానికి మాత్రం నయా పైసా ఖర్చు పెట్టలేదు' అని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'రాష్ట్రానికి మంచి రాజధాని ఎంత అవసరమో... ఆ రాజధానిపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడం కూడా అంతే అవసరం. అధికారం లేనప్పుడు అసెంబ్లీ సాక్షిగా రాజధానికి జై అన్న జగన్, అధికారంలోకి వచ్చిన తర్వాత నై అని అన్నారు. నయవంచనకు అసలైన రూపం జగనే. జగన్ కారణంగా ఐదేళ్లు రాష్ట్రానికి రాజధాని లేకుండా ప్రజలు బాధపడాల్సి వచ్చింది. కులాల మధ్య చిచ్చు, ప్రాంతాల మధ్య విషం నింపడమే జగన్‌రెడ్డి నీచ రాజకీయం. అమరావతిని ఒక ప్రాంతానికే చెందిన నగరంగా చిత్రీకరించడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. పీపీపీ విధానంలో వచ్చే సంస్థల యజమానులను తాము రాగానే అరెస్టు చేస్తామని బెదిరించడం జగన్ జుగుప్సాకర రాజకీయానికి తార్కాణం. 11 సీట్లకు పడిపోయినా, జగన్ తాచుపాము బుద్ధి మారకపోవడం దౌర్భాగ్యం' అని మంత్రి మండిపడ్డారు.

# పోటీపడి మద్యం సేవించి ఇద్దరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు మృతి



**అమరావతి :** ఉల్లాసంగా సంక్రాంతి పండుగను జరుపుకునేందుకు వచ్చి పోటీ పడి మద్యం సేవించిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు దుర్మరణం పాలయ్యారు. అన్నమయ్య జిల్లా కంభంవారిపల్లె మండలం బండవంటిపల్లెకు చెందిన ఆరుగురు యువకులు శనివారం మద్యం తాగేందుకు గ్రామశివారుకు వెళ్లారు.వారి మధ్య మద్యం తాగే విషయంలో పోటీగా 19 బీర్లు తాగడంతో పుష్పరాజ్(27), మణి కుమార్(35) అనే ఇద్దరు తీవ్రంగా అస్వస్థతకు గురయ్యారు. అనంతరం వీరిని పీలేరులో ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మణికుమార్ మృతి చెందాడు. చికిత్స పొందుతూ పుష్పరాజ్ మృతి చెందాడు. పుష్పరాజ్‌కు ఇంకా వివాహం కాలేదని, మణికుమార్‌కు భార్య, కుమారుడు ఉన్నారని పోలీసులు తెలిపారు.

# నాడు రూ. 30 లక్షలకు ఆర్‌సీబీ చెంతకు కట్‌చేస్తే టీమిండియాకు ట్రంప్ కార్డ్

అండర్-19 ప్రపంచకప్ 2026లో భారత యువ జట్టు తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో టీమ్ ఇండియా 18 పరుగుల తేడాతో ) అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ విజయంలో బంతితో మ్యాజిక్ చేసిన విహాన్ మల్హోత్రా హీరోగా నిలిచాడు. ఐపీఎల్ 2026 వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇతడిని కేవలం రూ. 30 లక్షలకే దక్కించుకోవడంతో, విహాన్ ప్రదర్శన ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.జింబాబ్వే వేదికగా జరుగుతున్న ఐసీసీ అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్, వర్షం కారణంగా అడ్డంకులు ఎదురైనప్పటికీ 48.4 ఓవర్లలో 238 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం వర్షం వల్ల బంగ్లాదేశ్ లక్ష్యాన్ని 29 ఓవర్లలో 165 పరుగులుగా నిర్ణయించారు.విహాన్ మల్హోత్రా స్పెల్ -- మ్యాచ్ టర్నింగ్ పాయింట్.బంగ్లాదేశ్ ఒకానొక దశలో 20 ఓవర్లలో 102/2 తో పటిష్టంగా కనిపించింది. వారు విజయం వైపు దూసుకుపోతున్న తరుణంలో, కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే బంతిని విహాన్ మల్హోత్రాకు అందించాడు. తన ఆఫ్-స్పిన్‌తో విహాన్ మ్యాజిక్ చేశాడు.



కేవలం 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు.బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీసి, గెలవాల్సిన మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పాడు.ఇన్నింగ్స్ చివరిలో అద్భుతమైన క్యాచ్ అందుకోవడమే కాకుండా, తన యార్కర్లతో బ్యాటర్లను కట్టడి చేశాడు.ఆర్సీబీ కుర్రాడి విజయం..!ఐపీఎల్ 2026 వేలంలో విహాన్ మల్హోత్రాను ఆర్‌సీబీ 30 లక్షల బేస్ ప్రైస్‌కే కొనుగోలు చేసింది. వేలంలో తక్కువ ధరకే దొరికిన ఈ "మిస్టరీ ఆల్-రౌండరు ఇప్పుడు ప్రపంచ వేదికపై తన సత్తా చాటుతుండటంతో బెంగళూరు అభిమానులు పండగ చేసుకుంటున్నారు. విరాట్ కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టులో విహాన్ వంటి యువ రక్తం చేరడం జట్టుకు అదనపు బలం కానుంది.

బ్యాటింగ్‌లో వైభవ్, అభినవ్ రాణన.కేవలం బౌలింగ్‌లోనే కాకుండా, బ్యాటింగ్‌లో కూడా భారత ఆటగాళ్లు రాణించారు. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (72), అభిజ్ఞాన్ కుందు (80) హాఫ్ సెంచరీలతో జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. బంగ్లాదేశ్ బౌలర్ అల్ ఫహద్ 5 వికెట్లు తీసినప్పటికీ, విహాన్ ధాటికి బంగ్లా బ్యాటర్లు నిలవలేకపోయారు.

# భారత గడ్డపై డారిల్ మిచెల్ అన్ స్టాపబుల్ ప్రపంచంలోనే మొదటి బ్యాటర్ గా రికార్డ్



భారత దేశంలో టీమిండియా పై వన్డేల్లో ఆడుతున్నప్పుడు ఏ బ్యాటర్ కైనా ఒత్తిడి ఉంటుంది. కానీ డారిల్ మిచెల్ మాత్రం ఇక్కడ ఆడుతుంటే తన సొంత ఊరిలో గల్లీ క్రికెట్ ఆడుతున్నంత ఈజీగా రెచ్చిపోతున్నాడు. ఇండోర్ వన్డేలో సెంచరీ పూర్తి చేసిన మిచెల్.. భారత దేశంలో టీమ్ ఇండియాపై వరుసగా ఐదు వన్డే ఇన్నింగ్స్‌ల్లో 50కి పైగా పరుగులు చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ అరుదైన ఘనత ఇప్పటివరకు క్రికెట్ దిగ్గజాలుగా పేరున్న సచిన్, కోహ్లీ లాంటి వారు ఆడే వేదికలపై ఏ విదేశీ బ్యాటర్ కు కూడా సాధ్యపడలేదు. మిచెల్ పరుగుల దాహం 2023 వన్డే వరల్డ్ కప్ నుంచి మొదలైంది. అప్పుడు లీగ్ మ్యాచ్‌లో భారత్‌పై 130 పరుగులు చేసిన మిచెల్, వాంఖడే స్టేడియంలో జరిగిన సెమీఫైనల్‌లో కూడా 134 పరుగులతో విరుచుకుపడ్డాడు. ఇక ప్రస్తుత సిరీస్‌లో కూడా అదే భీకర ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. వడోదరలో జరిగిన తొలి వన్డేలో 84 పరుగులు, రెండో వన్డేలో అజేయంగా 131 పరుగులు, ఇప్పుడు ఇండోర్‌లో కూడా 106 బంతుల్లో సెంచరీ బాది తన రికార్డును పదిలం చేసుకున్నాడు. వరుసగా 130, 134, 84, 131, 100o.. ఇవీ భారత గడ్డపై మిచెల్ చివరి ఐదు ఇన్నింగ్స్‌ల గణాంకాలు.. ఇదొక నమ్మశక్యం కాని రికార్డు.న్యూజిలాండ్ దిగ్గజం కేన్ విలియమ్సన్ 2014లో భారత్‌పై వరుసగా ఐదు 50o స్కోర్లు చేసినప్పటికీ, అవి వేర్వేరు దేశాల్లో జరిగాయి. కానీ భారత్‌లోనే.. భారత బౌలర్లపై వరుసగా ఐదుసార్లు 50 మార్కును దాటిన రికార్డు మాత్రం కేవలం మిచెల్‌కు మాత్రమే దక్కింది. ఓవరాల్‌గా భారత్‌తో జరిగిన చివరి ఏడు వన్డేల్లో మిచెల్ ఏకంగా మూడు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు సాధించడం అతని క్లాస్ బ్యాటింగుకు నిదర్శనం. స్పిన్నర్లను స్వీప్ షాట్లతో భయపెట్టడం, పేసర్లను స్టేడియం వెలుపలికి పంపడం మిచెల్‌కు అలవాటుగా మారిపోయింది.వచ్చే టీ20 వరల్డ్ కప్ 2026కు భారత్ ఆతిథ్యం ఇస్తున్న నేపథ్యంలో, మిచెల్ ఇలాంటి ఫామ్‌లో ఉండటం భారత మేనేజ్‌మెంట్‌కు పెద్ద ఆందోళనే. పీడకలలా వెంటాడుతున్న మిచెల్ వికెట్ తీయడం భారత బౌలర్లకు ఒక అగ్ని పరీక్షలా మారింది. మిచెల్ ఇన్నింగ్స్ వల్ల కివీస్ జట్టు కష్టాల్లో ఉన్నప్పుడల్లా కొండలా నిలబడి ఆదుకుంటున్నాడు. సింపుల్ గా చెప్పాలంటే.. మిచెల్ ఇప్పుడు కివీస్ జట్టుకు ఒక సూపర్ హీరోలా మారి, భారత బౌలర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాడు.

# '3డీ' ప్లేయర్ నుంచి బ్యాడ్ లక్కోడి వరకు టీమిండియా స్క్వాడ్ ఎంపికలో 5 వివాదాలు ఇవే



భారతదేశంలో క్రికెట్ ఒక మతం. ఇక్కడ ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవ లేదు. అయితే, ప్రపంచకప్ వంటి మెగా టోర్నీలకు జట్టును ఎంపిక చేసే సమయంలో సెలక్టర్లు చేసే కొన్ని నిర్ణయాలు అభిమానులకు, మాజీ క్రికెటర్లకు అస్సలు నచ్చవు. ముఖ్యంగా 2019 వరల్డ్ కప్ సమయంలో అంబటి రాయుడును కాదని విజయ్ శంకర్‌ను ఎంపిక చేయడం సృష్టించిన రచ్చ అంతా ఇంతా కాదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు టీమ్ ఇండియా సెలక్షన్‌లో చర్చనీయాంశమైన ప్రధాన వివాదాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.భారత జట్టులోకి రావడం ఎంత కష్టమో, వచ్చిన తర్వాత సెలక్టర్ల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అంతకంటే కష్టం. గత కొన్నేళ్లుగా టీమ్ ఇండియా ఎంపికలో జరిగిన 5 అతిపెద్ద వివాదాలు ఇవే:1. అంబటి రాయుడు వర్సెస్ విజయ్ శంకర్ (2019 వరల్డ్ కప్): భారత క్రికెట్ చరిత్రలో అత్యంత వివాదాస్పద ఎంపిక ఇదే. 2019 ప్రపంచకప్‌కు ముందు నాలుగో స్థానంలో అంబటి రాయుడు అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ, అతడిని కాదని సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ఎంచుకున్నారు. అప్పటి చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ.. విజయ్ శంకర్ '3an ప్లేయర్గ (బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ చేయగలడు) అని వ్యాఖ్యానించారు. దీనిపై రాయుడు ఆగ్రహంతో "ప్రపంచకప్ చూడటానికి త్రీడీ గ్లాసెస్ ఆర్డర్ ఇచ్చాను" అంటూ చేసిన ఎంచుకున్నారు. అప్పటి చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ మాట్లాడుతూ.. ట్వీట్ సంచలనం సృష్టించింది.2. వరుణ్ చక్రవర్తి ఫాస్ట్ సెలక్షన్ అండ్ ఫిట్‌నెస్: ఐపీఎల్‌లో మిస్టరీ స్పిన్నర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వరుణ్ చక్రవర్తిని టీ20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేయడం చర్చకు దారితీసింది. అయితే, ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్న అతడిని అనుభవజ్ఞుడైన యుజ్వేంద్ర చాహల్‌ను కాదని ఎందుకు తీసుకున్నారని విమర్శలు వచ్చాయి. టోర్నీలో వరుణ్ ప్రభావం చూపలేకపోవడంతో సెలక్టర్ల నిర్ణయంపై వేలెత్తి చూపారు.3. ఆయుష్ బదోనిపై సెలక్టర్ల విముఖత: ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరపున ఫినిషర్‌గా అదరగొట్టిన ఆయుష్ బదోనిని దేశవాళీ క్రికెట్‌లో లేదా ఇండియా-ఏ పర్యటనలకు ఎంపిక చేయకపోవడంపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. యువ ఆటగాళ్లకు సరైన అవకాశాలు ఇవ్వడంలో సెలక్షన్ కమిటీ విఫలమవుతోందని విమర్శకులు భావిస్తారు.4. సంజూ శాంసన్ నిరంతర నిరీక్షణ: ప్రతి సిరీస్ ఎంపిక సమయంలోనూ వినిపించే పేరు సంజూ శాంసన్. అద్భుతమైన ఫామ్‌లో ఉన్నప్పటికీ, అతడిని జట్టులోకి తీసుకోవడం, ఆ వెంటనే బెంచ్‌కే పరిమితం చేయడం లేదా డ్రాప్ చేయడం పట్ల సోషల్ మీడియాలో భారీ ఎత్తున నిరసనలు వ్యక్తమవుతుంటాయి. కేరళ ప్లేయర్ పట్ల సెలక్టర్లు వివక్ష చూపుతున్నారని అభిమానులు ఆరోపిస్తుంటారు.5. సీనియర్ల తొలగింపు (పుజారా -- రహానే): టెస్ట్ క్రికెట్‌లో టీమ్ ఇండియా వెన్నెముకగా నిలిచిన అజింక్యా రహానే, ఛతేశ్వర్ పుజారాలను జట్టు నుంచి తొలగించిన తీరు కూడా వివాదాస్పదమైంది. యువతకు అవకాశం ఇవ్వాలనే నిర్ణయం సరైనదే అయినా, వారిని గౌరవప్రదంగా పంపలేదనే అభిప్రాయం వ్యక్తమైంది.సెలక్షన్ అనేది ఎప్పుడూ కత్తిమీద సామే. ఎంతమందిని ఎంపిక చేసినా, ఎవరో ఒకరికి అన్యాయం జరిగిందనే వాదన వినిపిస్తూనే ఉంటుంది. అయితే, కేవలం ఫిట్‌నెస్ లేదా 'త్రీడీ' నైపుణ్యం వంటి కారణాలతో ప్రతిభ ఉన్న ఆటగాళ్లను దూరం మాత్రం టీమ్ ఇండియాకు నష్టం కలిగిస్తుందని విశ్లేషకుల అభిప్రాయం.

# బడ్జెట్ 2026 మధ్యతరగతికి మేలు చేస్తుందా?




యావత్ దేశం మొత్తం రాబోయే బడ్జెట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఇది మన దేశపు 88వ సాధారణ బడ్జెట్. ఈసారి బడ్జెట్ 2026పై మధ్యతరగతి వర్గాలకు భారీ అంచనాలు ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక మందగమనం, బలహీనమైన దేశీయ డిమాండ్ మధ్య, ప్రభుత్వం ఉపశమనం కల్పించాల్సిన ఒత్తిడిలో ఉంది. ట్యాక్స్ రిలీఫ్, ఉద్యోగ కల్పన బడ్జెట్‌లో ప్రాధాన్యతలుగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. అదనంగా ప్రభుత్వం ఆర్థిక లోటును నియంత్రించాల్సి ఉంటుంది. అందువల్ల ఈ బడ్జెట్ మధ్యతరగతికి శుభవార్త చెబుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.2026 బడ్జెట్‌లో మధ్యతరగతి వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ రిలీఫ్ లభించవచ్చు. గత బడ్జెట్‌లో కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి పన్ను ఉపశమనం కల్పించారు. ఇప్పుడు పన్ను రహిత ఆదాయ పరిమితిని మరింత పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు. జీతం పొందే తరగతికి ప్రామాణిక మినహాయింపు పెంపు కూడా చాలా కాలంగా ఉన్న డిమాండ్. ఇది జరిగితే మధ్యతరగతి వారి చేతుల్లో ఎక్కువ డబ్బు మిగిలి ఉంటుంది. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం వినియోగాన్ని పెంచడానికి చర్యలు తీసుకోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో డిమాండ్‌ను బలోపేతం చేయడం ప్రాధాన్యత కావచ్చు. పన్ను ఉపశమనంతో పాటు +టు నియమాలను సరళీకరించవచ్చు. ఇది రోజువారీ ఖర్చులపై భారాన్ని తగ్గిస్తుంది.మధ్యతరగతికి.మధ్యతరగతి వారు 2026 బడ్జెట్ నుండి ప్రధాన ప్రకటనల కంటే చిన్నదైన కానీ ప్రభావవంతమైన నిర్ణయాలను ఆశిస్తున్నారు. ట్యాక్స్ రిలీఫ్, ఉపాధి అవకాశాలు, ద్రవ్యోల్బణ నియంత్రణ కీలకమైన అంశాలు. ప్రభుత్వం వినియోగం, ఆదాయాన్ని పెంచడంపై దృష్టి పెడితే, సాధారణ కుటుంబాలు ఉపశమనం పొందవచ్చు. బడ్జెట్ రోజున చేయబోయే ప్రకటనలపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది.రైల్వేలకు ప్రాధాన్యతరేటింగ్ ఏజెన్సీలు, నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ బడ్జెట్‌లో రైల్వేలు కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. కొత్త రైలు మార్గాలు వేయడం, ట్రాక్‌లను డబుల్ చేయడం, సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టులు గణనీయమైన ఉపాధిని సృష్టిస్తాయని భావిస్తున్నారు. మౌలిక సదుపాయాల పెట్టుబడి నిర్మాణ, సేవా రంగాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. పరోక్షంగా మధ్యతరగతి కుటుంబాలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

# క్రెడిట్ కార్డులు వాడేవారందరూ తెలుసుకోవాల్సిన విషయం



భారత్‌లో క్రెడిట్ కార్డుల వినియోగం ఎక్కువగా ఉంది. ఎవ్వరి దగ్గర చూసినా వ్యాలెట్లలో ఇవి కనిపిస్తున్నాయి. కొంతమంది ఒకటి కంటే ఎక్కువ క్రెడిట్ కార్డులు వాడుతున్నారు. ఆఫర్లు, డిస్కౌంట్లు వస్తాయనే ఉద్దేశంతో కొంతమంది వీటిని ఉపయోగిస్తుంటే.. మరికొంతమంది డబ్బు అవసరాల కోసం వినియోగిస్తున్నారు.క్రెడిట్ కార్డుల వినియోగం భారత్ లో భారీగా పెరుగుతోంది. ఉద్యోగులు, వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు కూడా వీటిని వాడుతున్నారు. ఆఫర్లు, డిస్కౌంట్స్, క్యాష్ బ్యాక్ ఆఫర్లతో పాటు అత్యవసర సమయంలో డబ్బులు అవసరమైనప్పుడు ఉపయోగపడతామనే కారణంతో క్రెడిట్ కార్డులను వినియోగిస్తున్నారు. అలాగే క్రెడిట్ కార్డులు వాడి టైమ్‌కి చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ పెరుగుతుందనే కారణంతో కొంతమంది యూజ్ చేస్తున్నారు.క్రెడిట్ కార్డుల వినియోగం భారత్‌లో భారీగా పెరుగుతోంది. ఉద్యోగులు, వ్యాపారస్తులతో పాటు సామాన్య ప్రజలు కూడా వీటిని వాడుతున్నారు. ఆఫర్లు, డిస్కౌంట్స్, క్యాష్ బ్యాక్ ఆఫర్లతో పాటు అత్యవసర సమయంలో డబ్బులు అవసరమైనప్పుడు ఉపయోగప డతామనే కారణంతో క్రెడిట్ కార్డులను వినియోగిస్తున్నారు. అలాగే క్రెడిట్ కార్డులు వాడి టైమ్‌కి చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ పెరుగుతుందనే కారణంతో కొంతమంది యూజ్ చేస్తున్నారు.అయితే కస్టమర్లకు క్రెడిట్ కార్డు మంజూరు చేసేటప్పుడు బ్యాంకులు లిమిట్ విధిస్తాయి. ఒక్కొక్కరికి ఒక్కోలా క్రెడిట్ లిమిట్ అందిస్తాయి. అసలు ఈ లిమిట్‌ను బ్యాంకులు ఎలా నిర్ణయిస్తామనే అనుమానం చాలామందికి ఉంటుంది. ఏయే అంశాలు పరిగణలోకి తీసుకుంటాయనే దానిపై చాలామందికి అవగాహన ఉండదు. అయితే కస్టమర్లకు క్రెడిట్ కార్డు మంజూరు చేసేటప్పుడు బ్యాంకులు లిమిట్ విధిస్తాయి. ఒక్కొక్కరికి ఒక్కోలా క్రెడిట్ లిమిట్ అందిస్తాయి. అసలు ఈ లిమిట్‌ను బ్యాంకులు ఎలా నిర్ణయిస్తామనే అనుమానం చాలామందికి ఉంటుంది. ఏయే అంశాలు పరిగణలోకి తీసుకుంటాయనే దానిపై చాలామందికి అవగాహన ఉండదు.క్రెడిట్ కార్డు లిమిట్‌ను నిర్ణయించడంలో బ్యాంకులు మీ నెలవారీ జీతం, వార్షిక ఆదాయాన్ని పరిశీలిస్తాయి. ప్రతీ నెలా మీ అకౌంట్లో ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఎంత జమ అవుతుందనే విషయాన్ని లెక్కిస్తారు. ఎక్కువ ఆదాయం మీ అకౌంట్లో జమ అవుతుంటే క్రెడిట్ లిమిట్ ఎక్కువగా అందిస్తారు. ఆదాయం తక్కువగా ఉంటే లిమిట్ తక్కువగా ఇస్తారు.క్రెడిట్ కార్డు లిమిట్‌ను నిర్ణయించడంలో బ్యాంకులు మీ నెలవారీ జీతం, వార్షిక ఆదాయాన్ని పరిశీలిస్తాయి. ప్రతీ నెలా మీ అకౌంట్లో ఫిక్స్‌డ్ ఇన్‌కమ్ ఎంత జమ అవుతుందనే విషయాన్ని లెక్కిస్తారు. ఎక్కువ ఆదాయం మీ అకౌంట్లో జమ అవుతుంటే క్రెడిట్ లిమిట్ ఎక్కువగా అందిస్తారు. ఆదాయం తక్కువగా ఉంటే లిమిట్ తక్కువగా ఇస్తారు.ఇక క్రెడిట్ కార్డ్ లిమిట్‌ను నిర్ణయించడంలో మీ సిబిల్ స్కోర్ కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీరు నమ్మకమైన కస్టమర్లుగా బ్యాంకులు పరిగణిస్తాయి. దీంతో వీరికి అధిక లిమిట్‌ను ఆఫర్ చేస్తాయి. ఇక మీకు వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం సొమ్ము ఈఎంఐలకు చెల్లిస్తుంటే క్రెడిట్ కార్డు లిమిట్ ఎక్కువగా ఇవ్వరు.ఇక క్రెడిట్ కార్డ్ లిమిట్‌ను నిర్ణయించడంలో మీ సిబిల్ స్కోర్ కూడా ప్రధాన పాత్ర పోషిస్తోంది. 750 లేదా అంతకంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీరు నమ్మకమైన కస్టమర్లుగా బ్యాంకులు పరిగణిస్తాయి. దీంతో వీరికి అధిక లిమిట్‌ను ఆఫర్ చేస్తాయి. ఇక మీకు వచ్చే ఆదాయంలో ఎక్కువ శాతం సొమ్ము ఈఎంఐలకు చెల్లిస్తుంటే క్రెడిట్ కార్డు లిమిట్ ఎక్కువగా ఇవ్వరు.ఒక్కసారి క్రెడిట్ కార్డు పొందిన తర్వాత మీరు లిమిట్‌ను పెంచుకోవచ్చు. మీ జీతం పెరిగినా లేదా ఆదాయం పెరిగినా బ్యాంకులు మీకు మెస్సేజ్‌లు పంపుతాయి. ఇలాంటి సమయంలో లిమిట్ పెంపు రిక్వెస్ట్ పెట్టుకోండి. బ్యాంకులు పరిశీలించి మీ క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచుతాయి. అలాగే మీరు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే లిమిట్‌ను కూడా తగ్గిస్తాయి. దీంతో ఈ తప్పు చేయకండిఒక్కసారి క్రెడిట్ కార్డు పొందిన తర్వాత మీరు లిమిట్‌ను పెంచుకోవచ్చు. మీ జీతం పెరిగినా లేదా ఆదాయం పెరిగినా బ్యాంకులు మీకు మెస్సేజ్‌లు పంపుతాయి. ఇలాంటి సమయంలో లిమిట్ పెంపు రిక్వెస్ట్ పెట్టుకోండి. బ్యాంకులు పరిశీలించి మీ క్రెడిట్ కార్డు లిమిట్‌ను పెంచుతాయి. అలాగే మీరు సకాలంలో బిల్లులు చెల్లించకపోతే లిమిట్‌ను కూడా తగ్గిస్తాయి. దీంతో ఈ తప్పు చేయకండి

# బంగారం ధరలపై బిగ్ రిలీఫ్



ఆదివారం బంగారం రేట్లు స్థిరంగా కొనసాగుతున్నాయి. గోల్డ్ రేట్లు రోజురోజుకి పెరుగుతూ వస్తోన్నాయి. గత వారం రోజుల్లో ఏకంగా రూ.3 వేలకుపైగా పెరిగింది. కొద్ది రోజులుగా పెరుగుతూ వస్తోన్న ధరలతో కొనుగోలుదారులు షాక్ అవుతున్నారు. ఆదివారం ధరలు కాస్త స్థిరంగా ఉండటంతో కొనుగోలుదారులు ఊరట చెందుతున్నారు. ఆదివారం తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒకసారి బంగారం ధరలు ఇలా.-హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ బంగారం ధర రూ.1,43,780 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,31,800 వద్ద స్థిరపడింది.-విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర రూ.1,43,780 వద్ద కొనసాగుతోండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,31,800 వద్ద స్థిరపడింది.-చెన్నైలో 10 గ్రాముల 24 క్యారెట్ల బారం ధర రూ.1,44,870గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,44,870 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,32,800గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,32,800 వద్ద స్థిరపడింది.-బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,780 వద్ద కొనసాగుతోంది. శనివారం ఈ ధర రూ.1,43,780 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,31,800 వద్ద కొనసాగుతోంది. శనివారం ఈ ధర రూ.1,31,800 వద్ద స్థిరపడింది.-ఇక ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,43,930 వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,43,930 వద్ద స్థిరపడింది. ఇక 22 క్యారెట్ల గేల్డ్ రేటు రూ.1,31,950 వద్ద కొనసాగుతుండగా.. నిన్న ఈ ధర రూ.1,31,950 వద్ద స్థిరపడిందివెండి ధరల్లో మార్పులు-వెండి ధరలు 3 లక్షల మార్క్‌కు చేరుకున్నాయి-హైదరాబాద్‌లో ప్రస్తుతం కేజీ వెండి రూ.3,10,000 వద్ద కొనసాగుతోంది.-విజయవాడ, విశాఖపట్నంలో కూడా కేజీ వెండి ధర రూ.3,10,000గా ఉంది.-చెన్నైలో కేజీ వెండి రూ.3,10,000 వద్ద కొనసాగుతోంది-ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.2,95,000 వద్ద కొనసాగుతోంది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఇదే పూరి జీవితంలో సక్సెస్ మంత్రం మీరు ఫాలో అయితే



ప్రముఖ చిత్ర దర్శకుడు పూరి జగన్నాథ్ తన విజయ రహస్యం, స్ఫూర్తిదాయక పనితీరు గురించి ఒక ఆసక్తికరమైన అంశాన్ని పంచుకున్నారు. ఆయన ఖాళీగా ఉండటాన్ని అస్సలు ఇష్టపడరట. ఖాళీగా ఉంటే రాత్రి నిద్ర కూడా పట్టదని, నిరంతరం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉండటమే తన అలవాటు అని ఆయన వెల్లడించారు. పూరి జగన్నాథ్ దినచర్య తెల్లవారుజామునే మొదలవుతుంది. తన డ్రైవర్, ఇతర సిబ్బంది కంటే ముందే నిద్రలేచి పనులలోకి దిగుతానని ఆయన తెలిపారు. ఐదు గంటలకు అలారం పెట్టుకున్నా, అరగంట ముందే లేచి ఐదు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ నిరంతర పనిచేయాలనే తత్వం తనను ఎప్పుడూ చురుకుగా ఉంచుతుందని, దీనివల్ల జబ్బులు, జ్వరాలు దరిచేరవని ఆయన గట్టిగా నమ్ముతారు. పని చేయడం ద్వారా లభించే శక్తి, ఆరోగ్యం తనను ఎప్పుడూ ఉత్సాహంగా ఉంచుతాయని పూరి జగన్నాథ్ అభిప్రాయపడ్డారు. ఈ పని పట్ల నిబద్ధతే ఆయన విజయానికి ప్రధాన కారణాలలో ఒకటిగా చెబుతుంటారు.కాగా ప్రస్తుతం విజయ్ సేతుపతితో స్లమ్ డాగ్ అనే సినిమా తెరకెక్కిస్తున్నారు పూరి జగన్నాథ్. ఈ సినిమాతో ఆయన బౌన్స్ అవ్వాలని ఇండస్ట్రీ వర్గాలతో పాటు అభిమానులు కోరుకుంటున్నారు.

# రికార్డింగ్ రూమ్ టు మేకప్ రూమ్



తెలుగు సినీ ఇండస్ట్రీలో ఆయన మ్యూజిక్ వినిపిస్తే చాలు థియేటర్లు దద్దరిల్లిపోవాల్సిందే. తనదైన స్టెప్పులతో స్టేజ్ మీద మ్యాజిక్ చేసే ఈ రాక్ స్టార్, ఇప్పుడు వెండితెరపై హీరోగా విశ్వరూపం చూపించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటివరకు కేవలం స్వరాలనే నమ్ముకున్న ఈ స్టార్ కంపోజర్, ఇప్పుడు మేకప్ వేసుకుని కెమెరా ముందుకు వస్తున్నారు. ఆయన మాత్రమే కాదు, టాలీవుడ్‌ను ఊపేస్తున్న మరో సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ కూడా చాలా కాలం తర్వాత మళ్ళీ నటుడిగా పలకరించబోతున్నారు.రాక్ స్టార్ హీరోగా 'ఎల్లమ్మ'.చాలా కాలంగా టాలీవుడ్ సర్కిల్స్‌లో ఒక వార్త గట్టిగా వినిపిస్తోంది. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నారని అందరూ అనుకున్నదే ఇప్పుడు నిజమైంది. 'బలగం' సినిమాతో దర్శకుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వేణు ఎల్దండి, ఈ ప్రాజెక్టును తెరకెక్కిస్తున్నారు. నిజానికి ఈ కథను కొందరు హీరోలు రిజెక్ట్ చేసినప్పటికీ, వేణు మాత్రం దేవిశ్రీప్రసాద్ అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తారని నమ్మారు.'ఎల్లమ్మ' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాతో డీఎస్పీ తనలోని నటుడిని పరిచయం చేయబోతున్నారు. సంగీత దర్శకుడిగానే కాకుండా మంచి డాన్సర్‌గా పేరున్న ఆయన, ఈ చిత్రంతో ఏ స్థాయి పర్ఫార్మెన్స్ చూపిస్తారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.తమన్ రీ-ఎంట్రీ.. రెహమాన్ కొత్త అవతారం.ఈ జాబితాలో మరో సెన్సేషన్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ పేరు కూడా వినిపిస్తోంది. గతంలో 'బాయ్స్' చిత్రంతో నటుడిగా మెరిసిన తమన్, చాలా కాలం తర్వాత మళ్ళీ ముఖానికి మేకప్ వేసుకోబోతున్నారు. ఆయనతో పాటు ఆస్కార్ గ్రహీత ఏఆర్ రెహమాన్ కూడా ఒక క్రేజీ ప్రాజెక్టుతో నటుడిగా, దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. 'మూన్ వాక్' అనే చిత్రంలో రెహమాన్ తన కొత్త అవతారాన్ని చూపించనున్నారు. ఇలా టాప్ మ్యూజిక్ డైరెక్టర్లంతా ఒకేసారి హీరోలుగా మారి అదృష్టాన్ని పరీక్షించుకోవడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది.కోలీవుడ్ దారిలో టాలీవుడ్.తమిళ చిత్ర పరిశ్రమలో మ్యూజిక్ డైరెక్టర్లు హీరోలుగా మారి బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టడం మనం చూస్తూనే ఉన్నాం. విజయ్ ఆంటోని 'బిచ్చగాడు' సినిమాతో సెన్సేషన్ క్రియేట్ చేయగా, జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా ఫుల్ బిజీ అయిపోయారు. ఇప్పుడు అదే బాటలో తెలుగు కంపోజర్స్ కూడా ప్రయాణం మొదలుపెట్టారు. కేవలం మ్యూజిక్ రూమ్‌కే పరిమితం కాకుండా, వెండితెరపై కూడా సత్తా చాటగలమని వీరు నిరూపించడానికి సిద్ధమవుతున్నారు. మరి ఈ సంగీత సామ్రాజ్య అధినేతలు వెండితెరపై హీరోలుగా ఎంతవరకు మెప్పిస్తారో చూడాలి.

# వారెవ్వా..! ఐశ్వర్య రాజేష్ క్యూట్ ఫోటోలకు ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే



తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది.తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. తమిళ్ ఇండస్ట్రీ నుంచి వచ్చి తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకుంది అందాల ముద్దుగుమ్మ ఐశ్వర్య రాజేష్. కౌసల్య కృష్ణమూర్తి అనే సినిమాతో హీరోయిన్ గా తెలుగులోకి అడుగుపెట్టింది. తొలి సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార.ఆతర్వాత వరుసగా మిస్ మ్యాచ్, వరల్డ్ ఫేమస్ లవర్, టక్ జగదీష్, రిపబ్లిక్ సినిమాలతో ప్రేక్షకులను విశేషంగా అలరించింది. అదే విధంగా తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అందాల తార.గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గతంలో చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ .. రాంబంటు అనే సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఈ ముద్దుగుమ్మ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. గత ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ హీరోగా నటించగా.. ఆయన భార్యగా ఐశ్వర్య రాజేష్ నటించి మెప్పించింది. ఈ సినిమా తర్వాత ఐశ్వర్య పేరు మారుమ్రోగింది. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు. సినిమాలతో ఈ చిన్నది పెద్దగా బిజీగా ఉండటం లేదు కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ లో ఆకట్టుకుంటుంది. గ్లామరస్ ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తుంది. నెటిజన్స్ ఈ ముద్దుగుమ్మ అందానికి ఫిదా అవుతున్నారు.

# నాగార్జున, అమల లవ్‌స్టోరీ టాప్ సీక్రెట్ ఇదే



నటుడు సురేష్ చక్రవర్తి తన ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. నటి అమల అక్కినేనితో తనకున్న అనుబంధం, ఆమె అరంగేట్రం, నాగార్జునతో లవ్ స్టోరీపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సురేష్ చక్రవర్తి అమల అక్కినేనికి సొంత అన్నయ్య కానప్పటికీ, ఇండస్ట్రీలో ఆమెకు అన్నయ్యగా, మేనేజర్‌గా ఉండేవారు. ఆమెను తన సొంత చెల్లెలిగా భావించానని.. ఐదారు సంవత్సరాల పాటు ఒకే ఇంట్లో కలిసి జీవించామని చెప్పారు. ఇక అమల సినీ అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. దర్శకుడు టి. రాజేందర్ తన సినిమా కోసం ఒక నటి కోసం చూస్తున్నప్పుడు.. తానే అమలను సిఫార్సు చేశానన్నారు. మొదట నటించడానికి అమల ఆసక్తి చూపించాడు. కానీ తానే ఆమెను ఒప్పించాను. ఒకసారి అమల షూటింగ్‌కు రాలేనని టెలిగ్రామ్ పంపింది.ఆ సమయంలో ఆమె మనసు మార్చేందుకు దర్శకుడు రాజేందర్ తన సాయం కోరారని సురేష్ అనంరు. ఇక అప్పుడే తన స్నేహితుడు జగపతిబాబు సహాయంతో విశాఖపట్నంలో అమల ఎక్కడుందో కనిపెట్టాం. అమల రోడ్డు పక్కన ఒక కుక్కకు ఫుడ్ తినిపిస్తూ కనిపించింది. ఆమె జంతువుల పట్ల చూపించే ప్రేమను అప్పుడే అర్థం చేసుకున్నాం. అప్పటి నుంచి ఇప్పటిదాకా.. ఆమె అలానే ఉంది. ఎంత పేరు, ప్రతిష్టలు పెరిగినా.. సామాన్యంగా తన జీవితాన్ని సాగిస్తోందని అమల సింప్లిసిటీని పొగిడారు సురేష్.సొంతూరిలోనే సింపుల్ వ్యాపారం.. నెలకు రూ. లక్ష పక్కా..అమల ఓ ఇంట్రోవర్ట్. తన మనసులోని మాటను ఎక్కువగా బయటపెట్టదు. నాగార్జున, అమల లవ్ స్టోరీ గురించి తనకు ముందుగా తెలియదు. నాగార్జుననే అమలకు మొదట ప్రపోజ్ చేసి ఉంటారని తాను భావిస్తున్నానని సురేష్ అన్నారు. అమల సింప్లిసిటీ, డౌన్ టు ఎర్త్ స్వభావం, డబ్బుపై ఆసక్తి లేకపోవడం, జంతువుల పట్ల ప్రేమ లాంటి లక్షణాలతోనే నాగార్జున ఆమెను ఇష్టపడి ఉంటారని సురేష్ తెలిపారు. అక్కినేని కుటుంబంలోకి వెళ్ళిన తర్వాత కూడా.. అమలతో తనకున్న బంధం కొనసాగుతోందని.. తాను కెరీర్ పరంగా బిజీ కావడం, ఆ తర్వాత ఆస్ట్రేలియాకు వెళ్ళడం వల్ల తరచుగా కలవడం కుదరట్లేదని వివరించారు.

# మెగాస్టార్ మార్కెట్ స్టామినా..

## ఆరు రోజుల్లోనే 'మన శంకర వరప్రసాద్ గారు' బ్రేక్ ఈవెన్




మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ స్టామినా ఏమాత్రం తగ్గలేదని మరోసారి నిరూపితమైంది. ఈ సంక్రాంతికి విడుదలైన ఆయన కొత్త చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు (ఎంఎస్‌జీ)' వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా, విడుదలైన కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 261 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. భారీ పోటీ నడుమ కూడా రోజురోజుకూ కలెక్షన్లు పెరుగుతుండటం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.

ఈ సినిమా సాధించిన మరో అరుదైన ఘనత, కేవలం ఆరు రోజుల్లోనే అన్ని ఏరియాల్లో బ్రేక్ ఈవెన్ పూర్తి చేసుకోవడం. భారీ బడ్జెట్ చిత్రాలు లాభాల బాట పట్టడానికి కనీసం రెండు వారాల సమయం పడుతుండగా, 'ఎంఎస్‌జీ' రికార్డ్ వేగంగా బయ్యర్లకు లాభాలు పంచిపెడుతోంది. పండగ సెలవులను పూర్తిగా సద్వినియోగం చేసుకున్న ఈ చిత్రం, చిరంజీవి కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోయింది.దేశీయ మార్కెట్లోనే కాకుండా విదేశాల్లోనూ ఈ చిత్రానికి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికాలో చిరంజీవి గత రికార్డులను అధిగమించి త్వరలోనే 3 మిలియన్ డాలర్ల మార్క్‌ను అందుకునే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్‌లలో అడ్వాన్స్ బుకింగ్స్ ఇంకా బలంగానే కొనసాగుతున్నాయి. ఈ జోరు చూస్తుంటే రూ. 300 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది. 2026కు మెగాస్టార్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రూ. 1200కోట్ల హీరోయిన్ మనసు దోచిన టాలీవుడ్ హీరో!



భారీ హిట్ సినిమాలో తన నటనతో అందరినీ మంత్రముగ్ధులను చేసిన ఆ బ్యూటీ, ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమైంది. ఈ క్రమంలో తన మనసులోని మాటను బయటపెట్టి అభిమానులకు పెద్ద సర్ప్రైజ్ ఇచ్చింది. తెలుగులో తన ఫేవరెట్ హీరో ఎవరో వెల్లడిస్తూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఆ 1200 కోట్ల భామ ఎవరో, ఆమె మనసు గెలుచుకున్న ఆ టాలీవుడ్ స్టార్ ఎవరో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ఆ నటి మరెవరో కాదు.. 'దురంధర్ణ సెన్సేషన్ సారా అర్జున్.భారీ చిత్రాల దర్శకుడు గుణశేఖర్ సరికొత్త నటీనటులతో తెరకెక్కించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'యుఫోరియా'. ఫిబ్రవరి 6న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా సారా మాట్లాడుతూ తన వ్యక్తిగత ఇష్టాలను పంచుకున్నారు. అందులో భాగంగా తన ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండ అని తెలిపి అందరినీ ఆశ్చర్యపరిచారు. రౌడీ స్టార్ పై తనకున్న అభిమానాన్ని చాటుకోవడంతో విజయ్ ఫ్యాన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో పండగ చేసుకుంటున్నారు.సారా అర్జున్ 'యుఫోరియా' సినిమాను ఏడాది క్రితమే అంగీకరించారు. అయితే ఈ సినిమా వాయిదాలు పడుతూ వస్తుండగా, ఈలోపే ఆమె నటించిన బాలీవుడ్ మూవీ 'దురంధర్ణ విడుదలైంది. ఆ సినిమా ప్రపంచవ్యాప్తంగా అంచనాలకు మించి 1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టి సారా అర్జున్ క్రేజ్‌ను స్కై హైకి తీసుకెళ్లింది. ఇప్పుడు అదే క్రేజ్‌తో ఆమె టాలీవుడ్ ప్రేక్షకులను పలకరించబోతుండటంతో 'యుఫోరియా'పై అంచనాలు భారీగా పెరిగాయి.డ్రగ్స్? మాఫియా నేపథ్యంలో.ఈ సినిమా కేవలం రొమాంటిక్ డ్రామా మాత్రమే కాదు, సమాజంలో కుర్రకారును వేధిస్తున్న డ్రగ్స్ సమస్య చుట్టూ సాగే పవర్‌ఫుల్ థ్రిల్లర్. కంటికి రెప్పలా కాపాడుకున్న కొడుకు డ్రగ్స్ వలలో చిక్కుకుంటే, ఆ తల్లి తన బిడ్డను కాపాడుకోవడానికి చేసే పోరాటమే ఈ సినిమా అని ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. భూమికా చావ్లా తల్లి పాత్రలో కనిపిస్తుండగా, సారా అర్జున్ ఒక కీలక పాత్రలో మెప్పించబోతున్నారు. గుణశేఖర్ మార్క్ టేకింగ్ ఈ సినిమాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.గ్లోబల్ స్థాయిలో హిట్ అందుకున్న సారా అర్జున్, ఇప్పుడు టాలీవుడ్ ఎంట్రీతో ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి. తన ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండతో భవిష్యత్తులో ఆమె జంటగా నటించే అవకాశం వస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి డ్రగ్స్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ 'యుఫోరియా' గుణశేఖర్‌కు పూర్వవైభవం తీసుకువస్తుందో లేదో తెలియాలంటే ఫిబ్రవరి 6 వరకు ఆగాల్సిందే.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613